మానేరు జనత

తెలుగు దినపత్రిక — ఇది జనం గొంతుక

సమస్య ఏదైనా
జనం కోసం జనతా..
ఇదే మా ఆహ్వానం
ప్రజలు, ప్రభుత్వానికి మధ్య వారధి మీడియా
ప్రజా సమస్యలను వెలికితీసి..
వాటి పరిష్కారానికి పునాది వేసేది మీడియా
మీ సమస్య ఏదైనా మీ తరుపున నిలబడి
అటు అధికారులను గానీ,ఇటు రాజకీయ నాయకులను గానీ
నిలదీస్తూ, నిజాన్ని నిగ్గు తేలుస్తుంది జనతా..
రండి..మీ కలాన్ని కదపండి..
మీ గళాన్ని వినిపించండి.
అందరం కలిసికట్టుగా..
"జనతా"తో కలిసి ప్రజా సమస్యలపై పోరాడుదాం..!!
మొక్కవోని దీక్షతో పని చేద్దాం.. తగ్గేదేలే..!
జనం కోసం "జనతా"..
వెట్టాహికులు..
సంప్రదించాల్సిన మొబైల్ నంబర్.. 7989867251
- ఎడిటర్

22.09.2025 సోమవారం Monday | సంపుటి (Volume): 10 సంచిక (Issue) : 156 | పేజీలు : 8 Pages : 8 | వెల : 2 | Published from : Karimnagar

భారత్ జైత్రయాత్ర

07

ఏమేమీ పువ్వప్పునే గౌరమ్మా..

రాష్ట్రవ్యాప్తంగా మొదలైన బతుకమ్మ పండగ

ఎంగిలిపూల బతుకమ్మల వద్ద మహిళల సందడి

ప్రభుత్వ ఆధ్వర్యంలో వరంగల్‌లో ఘనంగా వేడుక

కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు కొండా సురేఖ, సీతక్క

02

తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ సంబురం రాష్ట్ర వ్యాప్తంగా మొదలైంది. తంగేడు, గునుగు, గుమ్మడి, కట్ల, గులాబీ, బంతి పూలతో అందంగా పేర్చిన ఎంగిలి పూల బతుకమ్మల చుట్టూ.. ఏమేమీ పువ్వప్పునే గౌరమ్మా.. ఏమేమీ కాయొప్పునే..!!, బతుకమ్మ, బతుకమ్మ ఉయ్యాలో... అంటూ ఆడి, పాడిన మహిళా లోకం తొమ్మిది రోజులు పాటు సాగే బతుకమ్మ వేడుకలకు ఆదివారం అట్టహాసంగా శ్రీకారం చుట్టింది.

పొదుపు పండుగకు శ్రీకారం

దేశ ప్రజలకు నవరాత్రి నజరానా

నచ్చిన వస్తువులు చౌకగా కొనుక్కోవచ్చు

99 శాతం వస్తువులు ఇక చౌక.. స్వదేశీ వస్తూత్పత్తికి ప్రాధాన్యం

నేను అవే కొంటా.. అవే వాడతా.. కొత్త మధ్యతరగతి దూసుకొస్తోంది

మిడిల్ క్లాస్కు బొనాంజా.. వారి ఆకాంక్షలు తీర్చేందుకే సంస్కరణలు

నవరాత్రి వేడుకలతో అభివృద్ధి పండుగ మొదలు

జీఎస్టీ సంస్కరణలపై ప్రధాని నరేంద్రమోడీ

జాతినుద్దేశించి ప్రసంగంలో కీలక వ్యాఖ్యలు

జనతా న్యూస్, న్యూఢిల్లీ: సుంకాలతో, వీసా ఫీజు పెంపులతో అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ రోజుకో తీరుగా దేశానికి ఆందోళన కలిగించే చర్యలతో విరుచుకుపడుతున్న తరుణంలో, మరికొద్ది గంటల్లో నవరాత్రి వేడుకలు మొదల వుతున్న వేళ, స్వదేశీ తారకమంత్రంతో అమెరికా సవాళ్ల ను ఎదుర్కొందామనే భరోసాను దేశ ప్రజలకు ప్రధాని నరేంద్ర మోడీ అందించారు. ఉద్యోగాల కోసం విదేశాలకు వెళ్లవద్దు.. స్వదేశంలో ఉంటూ ఉద్యోగాలు సృష్టించండి.. ఆవిష్కరణలు చేయండి అని భారతీయ యువతకు పిలుపుని చ్చారు. జీఎస్టీ సంస్కరణలతో దేశ ముఖ చిత్రం మారిపో తుందని హామీ

మిగతా 3 లో

> దేశ ప్రజలకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీపికబురు అందించారు. నవరాత్రుల తొలి రోజైన సోమవారం నుంచి దేశవ్యాప్తంగా 'జీఎస్టీ ఉత్సవ్' ప్రారంభం కానుందని ప్రకటించారు. కొత్తగా అమలవుతున్న జీఎస్టీ సంస్కరణల వల్ల వస్తువుల ధరలు గణనీయంగా తగ్గుతాయని, ఇది ప్రజలకు ఒక 'పొదుపు పండగ' అవుతుందని ఆయన అభివర్ణించారు. దేశ చరిత్రలో నూతన అధ్యాయానికి ఇదే నాంది అని స్పష్టం చేశారు. ఆదివారం సాయంత్రం జాతిని ఉద్దేశించి ప్రధాని మోదీ ప్రసంగించారు. కొత్త జీఎస్టీ రేట్లు అమల్లోకి రావడం వల్ల ప్రజలు తమకు ఇష్టమైన వస్తువులను తక్కువ ధరలకే సులభంగా కొనుగోలు చేయవచ్చని ప్రధాని తెలిపారు. "ఇది ప్రతి భారతీయుడికి ఒక జీఎస్టీ పొదుపు పండగలాంటిది," అని ఆయన అన్నారు.

హెచ్1 -బీ పై అమెరికా తూచ్

లక్ష డాలర్ల ఫీజుపై ట్రంప్ సర్కార్ వెనకడుగు

వార్షిక రుసుం కాదు.. అది వన్ టైమ్ ఫీజు

కొత్త దరఖాస్తులకు మాత్రమే వర్తిస్తుంది

పాతవారికి నో ప్రాబ్లెమ్ : వైట్ హౌస్

04

మృత్యువుకు చేరువవుతున్నా

తెలుగు రాష్ట్రాల ప్రజలకు డీఎస్పీ నళిని బహిరంగ లేఖ

ఆధ్యాత్మిక వేత్తగా సాగిన నాజీవితం ముగియబోతోంది

03

కేఏ పాల్‌పై లైంగిక వేధింపుల కేసు

ఆయన కార్యాలయంలో పనిచేసే యువతి ఫిర్యాదు

పాల్ తనని వేధిస్తున్నారంటూ షీ టీమ్స్‌ను ఆశ్రయించిన బాధితురాలు

03

నన్ను కుటుంబానికి దూరం చేసినోళ్ల భరతం పడతా

భవిష్యత్తులో నా జన్మభూమే నాకు కర్మ భూమి కావొచ్చు

సిద్దిపేట, చింతమడక ఎవరి సొత్తు కాదు

గతంలో ఇక్కడికి రావాలంటే కేజీఎఫ్‌లా ఆంక్షలుండేవి

ఇకపై ఆంక్షలు పెడితే మళ్లీ మళ్లీ వస్తా

తన స్వగ్రామం చింతమడకలో జరిగిన బతుకమ్మ వేడుకల్లో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత

తల్లిదండ్రులు క్షేమంగా ఉండాలని కోరుకునే తనని కుటుంబానికి దూరం చేసిన వాళ్ల భరతం పడతానని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత హెచ్చరించారు. కుటుంబానికి దూరమై దుఃఖంలో ఉన్న తనను తన స్వగ్రామం చింతమడక ఆదరించిందని, ప్రజలు ఆశీర్వదిస్తే తన జన్మభూమే భవిష్యత్తులో తన కర్మభూమి కావొచ్చునని పేర్కొన్నారు.

దంచికొట్టిన వర్షం

హైదరాబాద్‌లో పలు కాలనీలు జలమయం

మహబూబాబాద్ జిల్లా కొత్తగూడలో పొంగిన వాగులు

రాకపోకలు బంద్.. దెబ్బతిన్న మొక్కజొన్న, పత్తి పంటలు

భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)లో 11.2 సెం.మీ. వర్షపాతం

పిడుగుపాట్లకు ఇద్దరు మహిళల మృతి

శ్రీశైలం 10 గేట్లు, సాగర్ 26 గేట్లు ఎత్తివేత

నేడూ భారీ వర్షాలు.. 25న బంగాళాఖాతంలో అల్పపీడనం

జనతా న్యూస్, హైదరాబాద్ : హైదరాబాద్‌తో పాటు పలు జిల్లాలో భారీ వర్షం కురిసింది. అత్యధికంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)లో 11.2 సెం.మీ., మహబూబాబాద్ జిల్లా కొత్తగూడలో 10.8 సెం.మీ, ఖమ్మం జిల్లా ఎర్రుపాలెంలో 10 సెం.మీ. వర్షపాతం నమోదైంది. నారాయణపేట, ఆదిలాబాద్ జిల్లాల్లో ఇద్దరు మహిళలు పిడుగుపాట్లకు మృతిచెందారు. సోమవారం కూడా పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం

మిగతా 2 లో

నాలుగు రోజులు బిజీబిజీగా సీఎం రేవంత్

హైదరాబాద్, సెప్టెంబరు 21 : ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి 4 రోజుల పాటు బిజిబిజీగా గడపనున్నారు. సోమవారం ఉదయం కేంద్ర రహదారుల ప్రాజెక్టులు, భూ సేకరణ అంశాలకు సంబంధించి ఢిల్లీ నుంచి వచ్చే అధికారులతో సమీక్షిస్తారు. మధ్యాహ్నం పురపాలక శాఖపై సమీక్ష చేస్తారు. కాగా మంగళవారం మేడారం పర్యటనకు వెళ్లనున్నారు. సమ్మక్క-సారలమ్మల ప్రాంగణం అభివృద్ధికి సంబంధించిన మాస్టర్‌ప్లాన్‌పై అక్కడే చర్చిస్తారు. 24న పాట్నా వెళ్తారు. అక్కడ జరిగే కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశాల్లో పాల్గొంటారు. 25వరకు అక్కడే ఉంటారని సమాచారం.

ఉసురు తీస్తున్న యూరియా!.. కేటీఆర్

రైతుల ప్రాణాలను బలిగొంటున్న ఎరువుల కొరత

కొన్నిచోట్ల గొడవలు.. గాయాలపాలవుతున్న రైతన్నలు

క్యూలో నిలబడి సొమ్మసిల్లి పడిపోయిన అన్నదాతలు

కుటుంబాల్లోనూ చిచ్చు.. రైతుల మధ్య కొట్లాటలు

గిరిజన మహిళా రైతు చావుకు బాధ్యత సర్కారుదే: కేటీఆర్

హైదరాబాద్, సెప్టెంబర్ 21 : రాష్ట్రంలో యూరియా కొరత రైతులకు ప్రాణసంకటంగా మారింది. ఒక్క యూరియా బస్తా కోసం రైతులు తమ ప్రాణాలు కోల్పోతున్న దుర్భర పరిస్థితులు నెలకొన్నాయి. పంటలకు ప్రాణం పోయాల్సిన యూరియా.. కాంగ్రెస్ సర్కారు తీరుతో రైతుల ప్రాణాలు బలిగొంటున్నది. మరికొన్నిచోట్ల యూరియా కోసం జరిగిన తోపులాటల్లో రైతుల కాళ్లు, చేతులు విరిగిపోతున్నాయి. తలలు పగులుతున్నాయి. ఒక్కమాటలో చెప్పాలంటే, యూరియా కొరత పచ్చని పల్లెల్లో చిచ్చు రేపుతున్నది. అన్నదమ్ములాంటి రైతుల మధ్య అగ్గిరాజేస్తున్నది. ఎప్పుడూ కలిసి మెలిసి ఉండే రైతులు యూరియా కోసం తన్నుకొనే పరిస్థితి ఏర్పడింది. యూరియా కొరత కుటుంబాల్లోనూ చిచ్చు పెడుతున్నది. భార్యభర్తలు, తండ్రీ కొడుకుల మధ్య గొడవలకు కారణమవుతున్నది. ఇప్పటివరకు మీడియా సమాచారం మేరకు ఐదుగురు రైతులు యూరియా కొరత కారణంగా మరణించారు. ఈ సంఖ్య ఎక్కువగానే ఉండొచ్చని భా విస్తున్నారు. యూరియా కోసం వెళ్తూ రోడ్డు ప్ర మాదంలో మరణించిన వారు కొందరైతే.. యూ రియా పెట్టిన చిచ్చు కారణంగా తలెత్తిన గొడవల్లో మరణించిన వారు మరికొందరు. క్యూలైన్లలో నిల్చోలేక కొంతమంది రైతులు సొమ్మసిల్లి పడిపోతుంటే.. క్యూలైన్లలో జరిగిన తోపులాటల్లో మరికొందరు రైతులు గాయపడ్డారు.

రిటైర్డు ఆర్మీ చేతికి సర్కారీ దవాఖానల భద్రత

40:60 నిష్పత్తిలో నియామకాలు చేపట్టనున్న సర్కారు

హైదరాబాద్, సెప్టెంబరు 21 : ప్రభుత్వ ఆస్పత్రుల్లో భద్రత మరింత పటిష్టం చేయాలని నిర్ణయించిన సర్కారు.. అందుకు రిటైర్డ్ ఆర్మీ జవాన్లను నియమించుకోనున్నది. కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ పద్ధతిలో నియామకాలు జరుగుతాయి. ఇటీవల ప్రభుత్వాస్పత్రుల్లో వైద్యులు, వైద్య సిబ్బందిపై పెరుగుతున్న దాడులకు చెక్ పెట్టేందుకు సర్కారు ఈ మేరకు సూత్రప్రాయ నిర్ణయం తీసుకున్నది. రెండు రోజుల క్రితం ప్రభుత్వాస్పత్రుల్లో శానిటేషన్, సెక్యూరిటీ, పేషంట్ కేర్ విభాగాలపై సమీక్షించిన వైద్యారోగ్యశాఖ మంత్రి రాజనర్సింహ.. భద్రతా గార్డులుగా రిటైర్డు ఆర్మీ జవాన్లను నియమించాలని నిర్ణయించారు. ప్రస్తుతం 40శాతం రిటైర్డు ఆర్మీ, 60శాతం నాన్ ఆర్మీ భద్రతా గార్డులను నియమించాలని నిర్ణయించినా.. భవిష్యత్తులో పూర్తిస్థాయిలో రిటైర్డు ఆర్మీ జవాన్లతో ఆస్పత్రి భద్రతను పటిష్టపరిచే యోచనలో సర్కారు ఉంది. ఈ విషయమై ఏర్పాటైన వైద్యాధికారుల అధ్యయన కమిటీ.. ఇతర రా ష్ట్రాల్లో ఆస్పత్రుల భద్రతను పరిశీలించింది. ఇప్పటికే రిటైర్డు ఆర్మీ జవాన్లతో కూడిన ఓయూ భద్రతా వ్యవస్థనూ పరిశీలించిన కమిటీ.. ఆ విధానంపై సంతృప్తికరమైన నివేదికను ప్రభుత్వానికి సమర్పించింది.

23, 24న గ్రూప్ -2 సర్టిఫికెట్ వెరిఫికేషన్

హైదరాబాద్, సెప్టెంబర్ 21 : గ్రూప్-2 పోస్టుల భర్తీలో భాగంగా ఈ నెల 23, 24న సర్టిఫికెట్ వెరిఫికేషన్ నిర్వహించనున్నట్టు టీజీపీఎస్సీ ప్రకటించింది. ఉదయం 10:30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నాంపల్లిలోని తెలుగు విశ్వవిద్యాలయం ప్రాంగణంలో వెరిఫికేషన్ నిర్వహిస్తామని వెల్లడించింది. ఈ రెండు తేదీల్లో హాజరుకాని వారికి ఈ నెల 25న రిజర్వుడే ఉంటుందని కమిషన్ కార్యదర్శి డాక్టర్ ప్రియాంక తెలిపారు. అభ్యర్థుల జాబితాను https:// www. tgpsc.gov.in వెబ్‌సైట్‌లో పొందుపరిచామని వెల్లడించారు. 22 నుంచి 25 వరకు వెబ్ ఆప్షన్లు ఎంచుకోవచ్చని సూచించారు.

ఏమేమీ పువ్వొప్పునే గౌరమ్మా..

రాష్ట్రవ్యాప్తంగా మొదలైన బతుకమ్మ పండగ

ఎంగిలిపూల బతుకమ్మల వద్ద మహిళల సందడి

ప్రభుత్వ ఆధ్వర్యంలో వరంగల్‌లో ఘనంగా వేడుక

కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు కొండా సురేఖ, సీతక్క

తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ సంబురం రాష్ట్ర వ్యాప్తంగా మొదలైంది. తంగేడు, గునుగు, గుమ్మడి, కట్ల, గులాబీ, బంతి పూలతో అందంగా పేర్చిన ఎంగిలి పూల బతుకమ్మల చుట్టూ.. ఏమేమీ పువ్వొప్పునే గౌరమ్మా.. ఏమేమీ కాయొప్పునే..!!, బతుకమ్మ, బతుకమ్మ ఉయ్యాలో... అంటూ ఆడి, పాడిన మహిళా లోకం తొమ్మిది రోజులు పాటు సాగే బతుకమ్మ వేడుకలకు ఆదివారం అట్టహాసంగా శ్రీకారం చుట్టింది. పల్లె నుంచి పట్టణం దాకా ప్రతి ఊరిలో, ప్రతి వీధిలో పండగ శోభ సంతరించుకోగా.. ఎక్కడికక్కడ బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. వరంగల్ వేయి స్తంభాల గుడి ఆవరణలో రాష్ట్రప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలను ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు ధనసరి అనసూయ(సీతక్క), కొండా సురేఖ, వరంగల్ మేయర్ గుండు సుధారాణి, రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్ వెన్నెల, సంగీత నాటక అకాడమి చైర్‌పర్సన్ అలే ఖ్య తదితరులు పాల్గొన్నారు. వేయి స్తంభాల గుడి వద్దకు బతుకమ్మలతో వచ్చిన మంత్రులు సీతక్క, సురేఖ.. ఆ తర్వాత మహిళలతో కలిసి కాసేపు బతుకమ్మ ఆడారు. వేయి స్తంభాలు గుడి పరిసరాలు జనసంద్రాన్ని తలపించాయి. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లో జరిగిన వేడుకల్లో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్ మహిళలతో కలిసి బతుకమ్మ ఆడారు.

ఇక, రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో రవీంద్ర భారతీలో బతుకమ్మ వేడుకలు ప్రారంభమయ్యాయి. సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి మండలం మల్లుపల్లి గ్రామంలో బహుజన బతుకమ్మ సంబురాలను నిర్వహించారు. బహుజన బతుకమ్మ వ్యవస్థాపక అధ్యక్షురాలు విమలక్క ఈ వేడుకలో పాల్గొన్నారు. గ్రామంలో అమరులైన సంజీవ్, జాన్సన్, అక్తర్, కనకయ్యను వేడుకలో భాగంగా నిర్వహించిన కార్యక్రమంలో గుర్తు చేసుకుని ఆమె కంటతడి పెట్టుకున్నారు. ఇక, బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యాలయం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆ పార్టీ మహిళా విభాగం ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి.

బతుకమ్మను కాదని యూరియా కోసం క్యూకట్టి

ఖానాపురం : యూరియా కోసం రాష్ట్రంలో రైతులు పడుతున్న కష్టాలకు నిదర్శనంగా నిలిచే ఘటన ఇది. బతుకమ్మ అంటేనే ఆడవారి పండుగ. అలాంటిది వరంగల్ జిల్లా ఖానాపురం మండలం మనుబోతులగడ్డ గ్రామానికి చెందిన మహిళలు మాత్రం బతుకమ్మ పండుగను పక్కనపెట్టి మరీ యూరియా కోసం క్యూలు కట్టారు. గ్రామానికి సోమవారం ఉదయం యూరియా వస్తుందని, టోకెన్లు ఇస్తామని వ్యవసాయాధికారులు గ్రామ వాట్సాప్ గ్రూపులో ఆదివారం రాత్రి ఓ మెసేజ్ పెట్టారు. అంతే, అప్పటిదాకా బతుకమ్మ ఆడుతూ సందడిగా గడిపిన మహిళలంతా ఆటపాటలను ఎక్కడికక్కడ ఆపేసి యూరియా టోకెన్ల కోసం గ్రామంలోని ఎరువుల గోదాము వద్ద రాత్రి తొమ్మిది గంటలప్పుడు క్యూకట్టారు.

దంచికొట్టిన వర్షం

మొదటి పేజీ తరువాయి

హెచ్చరించింది. గ్రేటర్ హైదరాబాద్ వ్యాప్తంగా ఆదివారం రాత్రి కురిసిన భారీ వర్షానికి ప్రధాన రహదారులు, పలు కాలనీలు జలమయం అయ్యాయి. కొన్ని ప్రాంతాల్లో రోడ్లు చెరువులను తలపించాయి. నాచారం, హయత్‌నగర్, కాప్రా, మల్లాపూర్, గాంధీనగర్, గౌతమ్‌నగర్, మీర్జాల్‌గూడ, వెంకటగిరి ప్రాంతాల్లో రోడ్లపై మోకాలి లోతు నీరు నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. హయత్‌నగర్ డిఫెన్స్ కాలనీలో 8.7 సెంమీ, కాప్రాలో 7, చర్లపల్లిలో 6.1, ఉప్పల్‌లో 5.9, మల్కాజిగిరిలో 5.5 సెం.మీ. వర్షం కురిసింది. మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలంలో శనివారం రాత్రి కురిసిన వర్షానికి వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి. గార్ల వద్ద పాకాల వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. లోలెవల్ బ్రిడ్జిపై నుంచి నీరు ప్రవహిస్తుండడంతో పది గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. నడివాడలో గాలివాన బీభత్సం సృష్టించడంతో వంద ఎకరాల్లో మొక్కజొన్న నేలవాలింది. మరో 50 ఎకరాల్లో పత్తి పంట దెబ్బతింది.

వరి చేలు నీట మునిగాయి. సూర్యాపేట జిల్లా గరిడేపల్లిలో శనివారం రాత్రి కురిసిన భారీ వర్షానికి కోదాడ-మిర్యాలగూడ రహదారిపై నీరు నిలిచింది. నాగర్‌కర్నూల్ జిల్లా సరిహద్దులోని శ్రీశైలం ప్రాజెక్టుకు వరద కొనసాగుతోంది. ఆదివారం 2.76 లక్షల క్యూసెక్కులు వచ్చి చేరుతుండగా ప్రాజెక్టు పది గేట్లను తెరిచి 2,75,700 క్యూసెక్కులను కుడి, ఎడమ విద్యుత్ కేంద్రాల ద్వారా 65,626 క్యూసెక్కులను నాగార్జున సాగర్‌కు విడుదల చేస్తున్నారు. సాగర్ ప్రాజెక్టుకు ఎగువ నుంచి వచ్చిన వరదను వచ్చినట్టే దిగువకు విడుదల చేస్తున్నారు. ఆదివారం ఉదయం 26 గేట్ల ద్వారా

దిగువకు నీటి విడుదల చేస్తున్నారు.

25న అల్పపీడనం

ఈ నెల 25 నాటికి తూర్పు బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడనుందని, 26 నాటికి వాయుగుండంగా బలపడే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. దక్షిణ ఒడిసా, ఉత్తరాంధ్ర తీర ప్రాంతంలో 27 నాటికి తీరం దాటుతుందని పేర్కొంది. మరోవైపు, సోమవారం రాష్ట్రంలోని నిర్మల్, నిజామాబాద్, రంగారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్

కర్నూల్, వనపర్తి, నారాయణపేట, గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది.

పిడుగుపాట్లకు ఇద్దరు మహిళల మృతి

ఆదిలాబాద్ జిల్లా బోరజ్ మండలం పెండల్‌వాడ గ్రామానికి చెంది న నిర్మల (33), సంతోష్ దంపతులు ఆదివారం సాయంత్రం పొలం పనులు ముగించుకుని తిరుగు ప్రయాణమయ్యారు. నిర్మల సెల్‌ఫోన్ మరిచిపోవడంతో పొలం వద్దకు వెళ్లింది. ఒక్కసారిగా ఉరుములు మెరుపులతో భారీ వర్షం కురవడంతో ఆమె సెల్‌ఫోన్ తీసుకుని చెట్టు కింద నిలబడింది. ఆ సమయంలో పిడుగుపడి ఆమె అక్కడికక్కడే మరణించింది. నారాయణపేట జిల్లా మక్తల్ మండలం గోలపల్లి గ్రామంలో ఆదివారం మధ్యాహ్నం వర్షం కురవడంతో వరి చేలో కలుపు తీస్తున్న శంకరమ్మ(30), నాగమ్మ(32) సమీపంలోని చెట్టు కిందికి వెళ్లి నిలబడ్డారు. పిడుగుపడటంతో శంకరమ్మ అక్కడికక్కడే మృతిచెందింది.

ట్రిపుల్ ఆర్ భూనిర్వాసితులకు అండగా ఉంటాం

కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, బిజెపి రాష్ట్ర చీఫ్ రామచందర్ రావు

హైదరాబాద్: తెలంగా ణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన రీజినల్ రింగ్ రోడ్డు అంశం కేంద్ర ప్ర భుత్వం దృష్టికి రాలేదని కేంద్రమం త్రి కిషన్ రెడ్డి, బిజెపి రాష్ట్ర అ ధ్య క్షుడు రాంచందర్ రావులు స్పష్టం చేశారు. ట్రిపుల్ ఆర్ విషయం కేంద్ర ప్రభుత్వం దృష్టికి వచ్చిన వెం టనే తాము భూ నిర్వాసితులకు రై తు లకు అండగా నిలబడతామని హా మీ ఇచ్చారు. ఆదివారం బిజెపి నల్ల గొండ జిల్లా అధ్యక్షుడు నాగం వర్ని త్ రెడ్డి ఆధ్వర్యంలో సంస్థాన్ నారా యణపురం మండల త్రిబుల్ ఆర్ భూనిర్వాసితులు హైదరాబాదు లో ని బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రామచం ద ర్ రావుని కలిశారు. అదే సందర్భం లో కేంద్రమంత్రి జి కిషన్ రెడ్డిని కూ డా కలిసి తమ గోడు వెళ్ళబోసుకు న్నారు. ఈ సందర్భంగా భూనిర్వాసితులు మా ట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్ర భుత్వం నిబంధనలకు విరుద్ధంగా రీజి నల్ రింగ్ రోడ్డు ఇతర ప్రాంతా లలో దాదాపు 40 నుండి 50 కిలో మీటర్ల దూరంలో ఉన్న రీజినల్ రిం గ్ రోడ్డు మా మునుగోడు నియోజక వర్గం లో ని చౌటుప్పల్ లో గల దివి స్ కంపెనీ ని కాపాడడం కోసం, కొం తమంది రాష్ట్ర ప్రభుత్వ పెద్దల బి నామీల భూములను కాపాడడం కో సం నా రాయణపురం మండలంలో ఔటర్ రింగ్ రోడ్డు నుండి కేవలం 28 నుం డి 30 కిలోమీటర్ల దూరంలోనే అలై న్మెంట్ చేస్తున్నారని వివరించా రు. మా ప్రాంతం హైదరాబాద్ కు కూ తవేటు దూరంలో ఉంటుందని, అది ఇప్పటికే అభివృద్ధి చెందిన ప్రాంతం కాబట్టి ఇక్కడ భూముల ధరలు అధికంగా ఉన్నాయని, అం దులోను పంటలకు అనుగుణంగా ఉన్న సారవంతమైన భూములు ఈ భూములన్నీ కూడా ఎకరం రెండెక రాలు మూడెకరాలు ఉన్న రైతుల భూములే ఉన్న సన్నకారు రైతుల భూములు మొత్తం అలైన్మెంట్ లో పోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అందువల్లఇట్టి త్రిబుల్ ఆర్ అలైన్మెంట్ ను ఇతర ప్రాంతాలలో లాగా 40 నుండి 50 కిలోమీటర్ల దూరంలో వేయాలని అక్కడ భూ ముల ధరలు తక్కువగా ఉండడం తో పాటు ప్రభుత్వానికి దాదాపు 2000 కోట్ల అదనపు భారం తగ్గు తుందన్నారు .

అప్పుడు ఆ రోడ్డు పూర్తిగా వృత్తా కారంలో ఉంటుంది కావున కేంద్ర ప్ర భుత్వం మాకు సహకరించాలని నా రాయణపురం మండల భూ ని ర్వా సితుల సంఘం అధ్యక్షులు పల్లె పు ష్పాల్ రెడ్డి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తో పాటు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావులకు విన్నవించు కొని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా భూనిర్వాసితుల పక్షా న భారతీయ జనతా పార్టీ పూర్తి అండదండగా ఉంటుదని అవస రమైతే రైతులతో కలిసి భూ ని ర్వా సితుల పక్షాన పోరాడుతామని నా యకులు హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నా యకులు ప్రకాష్ రెడ్డి రాష్ట్ర కార్య వర్గ సభ్యులు దోనూరు వీరా రెడ్డి, బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్య దర్శి జక్కలి రాజు యాదవ్, సంస్థా న్ నారాయణపురం మండల భా రతీయ జనతా పార్టీ అధ్యక్షులు సుర్వి రాజు గౌడ్, గుండె మల్లేష్ యాదవ్, పల్లె శేఖర్ రెడ్డి, నడికుడి అంజయ్య, మన్నే నరేందర్ రెడ్డి, ప ల్లె భాస్కర్ రెడ్డి గుప్త నరేందర్ రెడ్డి పొట్ట ప్రభాకర్ గౌడ్, జాల వెంకటేష్, వర్ధం నాగార్జున, గాజుల భగత్, గుండె బుచ్చయ్య, గుండె జంగ య్య, సుక్క గోపాల్ వడ్డేపల్లి స్వా మి, యశోద, జాల లింగస్వామి, వర్ధన్ శేఖర్ చిలువేరు స్వామి శికిల మ్మెట్ల రాజు, కొలను వాసుదేవ్, లిం గయ్య, మేకల నరసింహా తదితరు లు పాల్గొన్నారు.

మృత్యువుకు చేరువవుతున్నా

తెలుగురాష్ట్రాల ప్రజలకు డీఎస్పీ నళిని బహిరంగ లేఖ

ఆధ్యాత్మిక వేత్తగా సాగిన నాజీవితం ముగియబోతోంది

హైదరాబాద్: తెలంగాణలో ఒక పోలీస్ అధికారినిగా, ఉ ద్యమకారిణిగా, రాజకీయవేత్తగా, ఆయుర్వేద ఆరోగ్య సేవికగా, ఆ ధ్యాత్మిక వేత్తగా సాగిన నాజీవితం ముగియబోతోంది... నాఆరోగ్య పరి స్థితి నెల రోజులుగా సీరియస్ గా ఉంది..ప్రస్తుతం క్రిటికల్ పొజిషన్ లో ఉన్నాను..మూడు (3)రోజుల నుండి నిద్ర లేదు.. రాత్రంతా మహా మృత్యుంజయ మంత్రాన్ని జపిస్తూ గడుపుతున్నాను. ఎనిమిది (8) ఏండ్ల క్రితం సోకిన Ruematoid ar thritis అనే విలక్షణ కీళ్ల జబ్బు (B lood cancer+ Bone Cancer) నెలలుగా టైపాయిడ్, డెంగ్యూ, చి కెన్ గున్యా వైరస్ల వల్ల తీవ్రస్థాయికి చేరింది. కనకణం పేలిపోతున్నట్లు, ఏ కీలుకా కీలువిరిచేసినట్లు నొప్పి తట్టుకోలేక పోతున్నాను. అని తె లుగురాష్ట్రాల ప్రజలకు డీఎస్పీ నళి ని బహిరంగ లేఖ రాసింది. డీఎస్పీ నళిని లేఖ పూర్తి పాఠం ఇలా ఉంది. తెలంగాణ ఉద్యమం లో కీలక పాత్ర పోషించిన డీఎస్పీ న ళిని గురించి ఎంత చెప్పుకున్నా త క్కువే. స్వరాష్ట్రం కసం తన ఉద్యో గాన్ని సైతం వదులుకుంది. ఉద్య మంలో పాల్గొన్నందుకు నాటి ప్రభు త్వం సస్పెన్షన్ వేటు వేసింది. తాజా గా నళిని ఆరోగ్యానికి సంబంధించి న విషయం అందరినీ షాక్ కు గురి చేసింది. చావు బతుకుల మధ్య న ళిని కొట్టు మిట్టాడుతోంది. ఈ క్ర మంలో తన అనారోగ్యంపై ఫేస్ బు క్ లో పోస్ట్ చేసింది. తెలుగు రాష్ట్ర ప్రజలకు డీఎస్పీ నళిని బహిరంగ లేఖ (వీలునామా, మరణ వాం గ్మూలం) రాసింది. 2018 లో ఈ జబ్బు ప్రారంభం అ యినప్పుడు ఇలాంటి స్థితియే ఏర్ప డ్డపుడు,మొండి పట్టుదలతో ఏదో సాధించాలనే తపనతో హరిద్వార్ వెళ్ళి రాందేవ్ బాబా పంచకర్మ సెం టర్ లో నెలల తరబడి ఉంటూ న న్ను నేను బాగుచేసుకున్నాను. కానీ ఇప్పుడు నాకు అంత దూరం పో యేంత ఓపిక లేదు. నిరామయంలో చేరేంత డబ్బు లేదు. 25 ఏండ్ల క్రిత మే నా శరీరం నాన్ స్టెరాయిడల్, యాంటీ ఇన్ఫ్లమేటరీ డ్రగ్స్ కు సె న్సిటివ్ గా మారిపోయింది. నేను ఫార్మసిస్టు ను కూడా. కాబట్టి అలో పతి మందులకు ఎన్ని సైడ్ ఎఫెక్ట్స్ ఉంటాయో నాకు బాగా తెలుసు. క నుక 30 లోపు ఉండాల్సిన RA ఫ్యాక్టర్ అత్యధికంగా 900 కు చే రి నా స్టెరాయిడ్స్ వాడకుండా ఆయు ర్వేదమే వాడుతూ, యోగ, ధ్యా నం, వేదాధ్యయనం, యజ్ఞముల ద్వారా మామూలు మనిషిగా మీ అందరి ముందు కనిపించాను. కానీ గత కొన్ని నెలలుగా మళ్ళీ

నాలో స్ట్రెస్ పెరుగుతూ వస్తుంది. దాని ప్ర భావమే రకరకాల ఆరోగ్య రుగ్మత లు చుట్టుముట్టాయి.

ఇంగ్లీష్ మందులను వాడక తప్పని పరిస్థితి. వాటి సైడ్ ఎఫెక్ట్స్ నా పరి స్థితిని ప్రమాద స్థాయి కి చేర్చాయి. నా గతమంతా వ్యధ భరితం. తెలం గాణ ఉద్యమ పోరాటం వల్ల నా ని లువెల్లా గాయాలే అయ్యాయి. రా జీనామా ద్వారా నాటి ప్రభుత్వం ప న్నిన పద్మవ్యూహం లోంచి బయట పడితే, డిపార్ట్మెంట్ నా వెన్నులో స స్పెన్షన్ అనే బల్లాన్ని కసితీరాదిం పింది. సహాయం చేసేవాడు కనిపిం చక, నొప్పిని భరిస్తూనే 12 ఏళ్ల అ జ్ఞాతవాసాన్ని అనుభవించాను. మ హర్షి దయానందుని దయవల్ల ఒక

చక్కని ఆధ్యాత్మిక మార్గాన్ని కనుగొ ని, అందులో విశేషమైన కృషి చే స్తూ యజ్ఞ బ్రహ్మగా %వ్వూా% (వేద యజ్ఞ పరిరక్షణ సమితి) సంస్థాపకు రాలుగా ఎదిగి, హిందీ అభిమాను లను కూడా సంపాదించుకొని,నా దారిని రహదారిగా పూల బాటగా మలచుకున్నాను. నళిని మళ్ళీ వి కసించింది.

ఇలాంటి తరుణంలో నేటి CM అధి కారంలోకి రాగానే నా ఫైల్ను ఎందుకో తెరిచారు. నాకేదో సహాయం చే స్తానని ప్రకటన చేశారు. వారిని కలిసి నా మనసులో మాట చెప్పా ను. సస్పెన్షన్ పై విచారణ చేయించి ఇన్నెండ్లు ఇవ్వకుండా ఎగ్గొట్టిన స బ్సిస్టెన్స్ అల్లోవెన్స్ లెక్కకట్టి (సు మారు 2 కోట్లు) ఇవ్వండి అని అడు గుతూ 16 పేజీల స్వీయ లిఖిత రి పోర్ట్ ను ఇచ్చాను. వీలైతే వేద వి ద్యా కేంద్ర స్థాపనకు గ్రాంట్ కూడా ఇ మ్మని అడిగాను.(రెండోది వారి పార్టీ పాలసీ కి విరుద్ధం. నేను హిందూ కాకపోయి ఉంటే వెంటనే గ్రాంట్ శాంక్షన్ అయి ఉండేది). 6 నెలల తర్వాత నా పిటిషన్ పొజిషన్ కను క్కుంటే చెత్త బుట్ట పాలైంది అని తె లిసింది. నా ఆఫీస్ కాపీ ని మళ్ళీ స్కాన్ చేసి పంపాను. దానిపై ఇప్ప టి వరకు స్పందన లేదు.

మీడియా మిత్రులకు విజ్ఞప్తి.

నేను చస్తే ఎవరూ సస్పెండెడ్ ఆఫీసర్ అ ని రాయకండి.రిజైన్డ్ ఆఫీసర్, కవ యిత్రి, యజ్ఞ బ్రహ్మ అని నన్ను సం భోదించండి. నా శరీరానికి జరగా ల్సిన అంతిమ సంస్కారం వైదికం గా జరగాలి బ్రతుకుండగా నన్ను తె లంగాణ పోరాట విషయంలో ఏ నా యకుడు సన్మానించలేదు. నేను చ నిపోయాక అంటే పోస్టుమస్ అవా ర్డులు, రివార్డులు ఇవ్వడానికి బయ లుదేరే రాష్ట్ర నాయకులకు ఒక విన తి. బ్రతుకుండగా నన్ను పట్టించు కొని మీరు రాజకీయ లబ్ధి కోసం నా పేరును వాడుకోవద్దు.

ఒకవేళ నా ఈ ప్రస్తుత దయనీయ స్థితి మీలో ఎవరో ఒకరి ద్వారా కేం ద్ర ప్రభుత్వ దృష్టికి చేరితే,నాకు స రైన, ఖరీదైన వైద్యం అందితే నేను ప్రాణాపాయ స్థితి నుండి బయట ప డతాను. లేదంటే.. ఇంకా 3,4 పుస్త కాలు రచించాలని,100 వీఐపీ య జ్ఞాలు పూర్తి చేయాలని, ఆధ్యాత్మిక కేంద్రం స్థాపించి విద్యార్థులకు శిబి రాలు నిర్వహించి సనాతన ధర్మా న్ని బోధించి వారిని ధర్మ పరిరక్షకు లుగా తీర్చిదిద్దాలని, మోక్ష సాధన తీవ్రతరం చేయాలని ఇలాంటి నా కోరికలు ఈ జన్మలో తీరేలా లేవు. నా పేరు పై ఉన్న ఒక్కగానొక్క ఇం టి స్థలం %ఙఎజూం% కు చెందుతుంది. బ్ర తుకుండగా దేశ ప్రధాని ని కలవలేక పోయాను.వారు కరుణామయులు. నా మరణానంతరం వారు నా లక్ష్య సాధన కోసం ఏమైనా ఇవ్వాలి అనుకుంటే మా వేదామృతం ట్రస్ట్ కు ఇవ్వవలసిందిగా మనవి. నా జీ వితపు అంతిమ లక్ష్యమైన మోక్ష సాధనను మళ్ళీ జన్మలో కొనసాగి స్తాను అని పేర్కొంది.

నన్ను కుటుంబానికి దూరం చేసినోళ్ల భరతం పడతా

భవిష్యత్తులో నా జన్మభూమే నాకు కర్మ భూమి కావొచ్చు

సిద్దిపేట, చింతమడక ఎవరి సొత్తు కాదు

గతంలో ఇక్కడికి రావాలంటే కేజీఎఫ్‌లా ఆంక్షలుండేవి

ఇకపై ఆంక్షలు పెడితే మళ్లీ మళ్లీ వస్తా

తన స్వగ్రామం చింతమడకలో జరిగిన బతుకమ్మ వేడుకల్లో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత

సిద్దిపేట, సెప్టెంబరు 21 : తల్లిదండ్రులు క్షేమంగా ఉండాలని కోరుకునే తనని కుటుంబానికి దూరం చేసిన వాళ్ల భరతం పడతానని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత హెచ్చరించారు. కుటుంబానికి దూరమై దుఃఖంలో ఉన్న తనను తన స్వగ్రామం చింతమడక ఆదరించిందని, ప్రజలు ఆశీర్వదిస్తే తన జన్మభూమే భవిష్యత్తులో తన కర్మభూమి కావొచ్చునని పేర్కొన్నారు. తన స్వగ్రామం, సిద్దిపేట జిల్లా చింతమడకలో ఆదివారం జరిగిన ఎంగిలి పూల బతుకమ్మ వేడుకల్లో కవిత పాల్గొన్నారు. చింతమడక జడ్పీ హైస్కూల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో మహిళలతో కలిసి ఎంగిలి పూల బతుకమ్మ ఆడారు. ఈ సందర్భంగా ప్రజలనుద్దేశించి కవిత మాట్లాడుతూ.. తన జీవితంలో గత ఏడాది ఒక రకమైన బాధాకర పరిస్థితులుండగా, ఈ ఏడాది కూడా ప్రత్యేక పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. 2004లో కేసీఆర్ తన పదవికి రాజీనామా చేసి ఎంపీగా వెళ్లడంతో ఆయన స్థానంలో స్థానికంగా మరొకరిని పెట్టారన్నారు. నాటి నుంచి నేటి వరకు సిద్దిపేట, చింతమడక ప్రైవేటు ఆస్తుల్లా మారాయని, ఈ ప్రాంతాలకు రావాలంటే కేజీఎఫ్ మాదిరిగా ఆంక్షలు ఉండేవని ఆరోపించారు. కేసీఆర్ అనే చిరుతపులిని కన్న గడ్డ అయిన చింతమడక మీద ఎవరీ ఆంక్షలు చెల్లవని నిరూపించేందుకే తాను ఈ వేడుకలకు హాజరయ్యానని స్పష్టం చేశారు. చింతమడక గడ్డకు ఎంత పౌరుషం ఉందో చూపిస్తానని, ఈ ప్రయాణంలో తనకు అండగా ఉండాలని ప్రజలను కోరారు. ఏ ఊరు ఎవరి అయ్య జాగీరు కాదని, కానీ తమ జాగీరుగా భావిస్తున్న కొందరి భరతం కచ్చితంగా పడతానని చెప్పారు. ఏదో రాజకీయంగా ఆంక్షలు పెడితే ఆగేదీ లేదని, ఎన్నిసార్లు ఆంక్షలు పెడితే అన్ని సార్లు చింతమడక వస్తానని స్పష్టం చేశారు. చింతమడకలో కేసీఆర్‌ను చంద్రుడని పిలుస్తారని, అలాంటి చంద్రునికి కొంతమంది మచ్చ తెచ్చే పని చేశారన్నారు. తాను ఆ విషయం చెప్పడంతోనే తనని కుటుంబానికి దూరంగా పంపారని, కుటుంబానికి దూరమయ్యానే దుఃఖంలో ఉన్న తనను చింతమడక ఆదరించిందంటూ కవిత ఉద్వేగంగా మాట్లాడారు.

జీఎస్టీ సంస్కరణలతో పేదలకు న్యాయం

మహనీయుడు కొండా లక్ష్మణ్ బాపూజీ: సంజయ్

కరీంనగర్, సెప్టెంబరు 21 : కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీఎస్టీ సంస్కరణలతో పేదలకు న్యాయం జరుగుతుందని కేంద్రహోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. తెలంగాణ ఉద్యమ నేత కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా ఆదివారం కరీంనగర్‌లో ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. జీఎస్టీ సంస్కరణలతో ప్రజలకు జరిగిన నష్టమేంటో చెప్పకుండా ఇడ్లీ, దోశ, వడ అంటూ పనికిమాలిన మాటలు మాట్లాడటం సరికాదన్నారు. తెలంగాణ ఏర్పాటు కోసం సొంత ఇంటినే త్యాగం చేసిన వ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజీ అన్నారు. 96 ఏళ్ల వయస్సులో తెలంగాణ కోసం జంతర్‌మంతర్ వద్ద ఎముకలు కొరికే చలిలో దీక్ష చేసిన నాయకుడని కొనియాడారు.

కేపీ పాల్‌పై లైంగిక వేధింపుల కేసు

ఆయన కార్యాలయంలో పనిచేసే యువతి ఫిర్యాదు

పాల్ తనని వేధిస్తున్నారంటూ షీ టీమ్స్‌ను ఆశ్రయించిన బాధితురాలు

పంజాగుట్ట, సెప్టెంబరు 21 : ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేపీ పాల్‌పై లైంగిక వేధింపుల కేసు నమోదైంది. పాల్ తనను లైంగిక వేధింపులకు గురి చేశారంటూ ఆయన కార్యాలయంలో పని చేసే ఓ యువతి పాల్‌పై పోలీసులకు ఫిర్యాదు చేసింది. వివరాలిలా ఉన్నాయి. ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేపీ పాల్ కార్యాలయంలో ఓ యువతి ఆగస్టు 28న అమెరికన్ కో-ఆర్డినేటర్‌గా ఉద్యోగంలో చేరింది. తాను నైట్ షిఫ్ట్‌లో ఉండగా కేపీ పాల్ తనను తాకుతూ అసభ్యంగా ప్రవర్తించారని, వాట్సాప్‌లో అసభ్యకరమైన మెసేజ్‌లు పంపి వేధించారంటూ ఆమె షీటీమ్స్‌ను ఆశ్రయించింది. కేపీ పాల్ వద్ద ఉద్యోగం మానేసిన ఆమె తన ఆరోపణలకు సంబంధించిన ఆధారాలను కూడా షీటీమ్స్‌కు సమర్పించింది. షీటీమ్స్ అధికారుల సూచనల మేరకు ఆ యువతి శనివారం రాత్రి పంజాగుట్ట పోలీసుస్టేషన్‌లో కేపీ పాల్‌పై ఫిర్యాదు చేసింది. తన వద్ద ఉన్న ఆధారాలను పోలీసులకు అందజేసింది. ఆ ఫిర్యాదు మేరకు కేపీ పాల్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. దర్యాప్తులో భాగంగా పోలీసులు కేపీ పాల్ కార్యాలయానికి వెళ్లగా తాళం వేసి ఉంది. కేపీ పాల్ ఆచూకీ కోసం అక్కడున్న ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బందిని పోలీసులు ప్రశ్నించగా.. ఆయన అప్పుడప్పుడు కార్యాలయానికి వచ్చి వెళుతుంటారని చెప్పినట్లు సమాచారం. కేపీ పాల్‌ను ఫోన్‌లో సంప్రదించేందుకు ప్రయత్నించామని, ఆయన అందుబాటులో లేరని పోలీసులు తెలిపారు. కేసు దర్యాప్తు కొనసాగుతోంది.

కశ్మీర్ సమస్య తేలకుండా భారత్‌తో సత్సంబంధాలు అసాధ్యం : షెహబాజ్

భారత్ సహకరించాల్సింది పోయి యుద్ధ వైఖరి అవలంబిస్తోందని విమర్శ
కశ్మీర్ అంశాన్ని గాజాలో జరుగుతున్న యుద్ధంతో పోల్చిన పాక్ ప్రధాని
గత యుద్ధాలతో బిలియన్ల డాలర్లు నష్టపోయామని ఆవేదన



లండన్ : కశ్మీర్ సమస్యకు పరిష్కారం లభించకుండా భారత్‌తో సాధారణ సంబంధాలు సాధ్యమవుతాయని ఎవరైనా అనుకుంటే, అది పగటి కలలు కనడమే అవుతుందని పాకిస్థాన్ ప్రధానమంత్రి షెహబాజ్ షరీఫ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఐక్యరాజ్యసమితి సమావేశాలకు హాజరయ్యే ముందు లండన్‌లో ఆయన ప్రవాస పాకిస్థానీలతో జరిగిన ఒక సమావేశంలో మాట్లాడారు. ఇరు దేశాల మధ్య శాంతియుత వాతావరణం నెలకొనాలంటే కశ్మీర్ అంశాన్ని తేల్చాల్సిందేనని ఆయన స్పష్టం చేశారు. "భారత్, పాకిస్థాన్ పొరుగు దేశాలు. మనం కలిసే జీవించాలి. కానీ కశ్మీరీ ప్రజల త్యాగాలు వృథా కారాదు. వారి రక్తం ప్రవహిస్తున్నంత కాలం శాంతి సాధ్యం కాదు. భారత్ సహకరించే ధోరణిలో కాకుండా యుద్ధ వైఖరితో వ్యవహరిస్తోంది" అని షెహబాజ్ విమర్శించారు. ఏప్రిల్ 22న జరిగిన పహల్గాం దాడిపై అంతర్జాతీయ దర్యాప్తు జరగాలని ఆయన డిమాండ్ చేశారు. గతంలో భారత్‌తో జరిగిన నాలుగు యుద్ధాల వల్ల తమ దేశం బిలియన్ల కొద్దీ డాలర్లను నష్టపోయిందని షరీఫ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆ డబ్బును పాకిస్థాన్ ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం ఖర్చు చేసి ఉంటే దేశం ఎంతో అభివృద్ధి చెందేదని అన్నారు. "మనం ప్రేమతో, పరస్పర గౌరవంతో జీవించాలా లేక పోరాటాలతోనే కొనసాగాలా అన్నది మన చేతుల్లోనే ఉంది" అని ఆయన వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా కశ్మీర్ అంశాన్ని గాజాలో జరుగుతున్న పరిణామాలతో షెహబాజ్ పోల్చారు. గాజాలో 64 వేల మందికి పైగా ప్రజలు ప్రాణాలు కోల్పోయారని, ఇజ్రాయెల్ దురాగతాలకు పాల్పడుతోందని ఆరోపించారు. కశ్మీర్, గాజా రెండు సమస్యలపైనా అంతర్జాతీయ సమాజం దృష్టి సారించాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు. కాగా, ఉగ్రవాదం, చర్చలు ఏకకాలంలో జరగవని భారత్ ఇప్పటికే పలుమార్లు స్పష్టం చేసిన విషయం తెలిసిందే.

పాలస్తీనాను గుర్తించిన మూడు దేశాలు

లండన్ : బ్రిటన్, కెనడా, ఆస్ట్రేలియా ఆదివారం లాంఛనంగా పాలస్తీనా దేశాన్ని గుర్తించాయి. ఇది సమస్య పరిష్కారానికి తోడ్పాటును అందిస్తుందని పాలస్తీనా విదేశాంగ మంత్రి వర్సెన్ షాహిన్ హర్షం వ్యక్తం చేయగా.. ఇజ్రాయెల్, అమెరికా విమర్శించాయి. 'ఇది మనల్ని సార్వభౌమాధికారం, స్వాతంత్ర్యానికి దగ్గర చేసే చర్య. ఇది రేపు యుద్ధాన్ని ముగించకపోవచ్చు కానీ మనల్ని ముందుకు తీసుకెళ్లే చర్య. దీన్ని మనం నిర్మించి విస్తరించాలి' అని షాహిన్ రమల్లాహ్‌లో విలేకరులతో అన్నారు. ఆమె వ్యాఖ్యలను ఇజ్రాయెల్ తోసిపుచ్చుతూ క్షేత్ర స్థాయిలో వాస్తవాలను ఇది మార్చలేదని తెలిపింది. ఇటీవల ఇజ్రాయెల్ మిత్ర దేశాలు కూడా గాజాపై ఇజ్రాయెల్ దాడులను ఖండించాయి. ఐక్యరాజ్య సమితి విచారణ కమిషన్ కూడా గాజాలో ఇజ్రాయెల్ సామూహిక హత్యాకాండకు పాల్పడుతున్నదని తెలిపింది.

ఫిలిప్పీన్స్‌లో 'నేపాల్' తరహా నిరసనలు

ప్రభుత్వ అవినీతిపై వెల్లువెత్తిన ఆగ్రహం

మనీలా : నేపాల్‌లో ప్రభుత్వ అవినీతిపై వెల్లువెత్తిన ప్రజాగ్రహం.. ఇప్పుడు ఫిలిప్పీన్స్‌ను తాకింది. ప్రభుత్వ అవినీతి బాగోతాలపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆదివారం దేశ రాజధాని మనీలాలో ప్రజలు పెద్ద ఎత్తున నిరసనలకు దిగారు. వారిని నియంత్రించడానికి పెద్ద ఎత్తున భద్రతా బలగాలను మోహరించాల్సి వచ్చింది.వరద నియంత్రణ ప్రాజెక్టుల కోసం కేటాయించిన భారీ మొత్తంలోని(సుమారుగా రూ.83 వేల కోట్లు) డబ్బు.. ప్రభుత్వ పెద్దలు, అధికారులు, బడా వ్యాపారుల జేబుల్లోకి వెళ్లిందన్న ఆరోపణలు ప్రభుత్వాన్ని కుదిపేస్తున్నాయి.

పొదుపు పండుగకు శ్రీకారం

మొదటి పేజీ తరువాయి

ఇచ్చారు. భారత్ వృద్ధి కథనం సరికొత్త పుంతలు తొక్కుతుందని తెలిపారు. ఈ పండుగ సీజన్ మన దేశానికి శాంతి, సమృద్ధి, ఐక్యతను తీసుకురావాలని ఆకాంక్షించారు.

ప్రతీ భారతీయుడు ఈ దేశానికి శక్తివంతమైన ఆత్మ

అమెరికా లాంటి దేశాల నుంచి భారత్ ప్రతికూల పరిస్థితు లను ఎదుర్కొంటున్న తరుణంలో ముఖ్యమైన విషయా లను మీతో పంచుకోవడానికి మీ ముందుకు వచ్చాను అని ప్రధాని మోడీ అన్నారు. దేశ ప్రజలకు శు భాకాంక్షలు తెలిపిన అనంతరం ఆయన మాట్లాడుతూ "నీవు ఎవరైనా సరే.. రైతు, కార్మికుడు, ఉద్యోగి, వ్యాపారి, లేదా యువత నీవు ఈ దేశ శక్తివంతమైన ఆత్మవు. ఈ సాయంత్రం, నేను మీతో కొన్ని ముఖ్యమైన విషయాలను పంచుకోవడానికి వచ్చాను. ఇవి మీ జీవితాలను మరింత సులభతరం చేస్తాయి, మన దేశాన్ని మరింత బలంగా, స్వయంసమృద్ధంగా మారుస్తాయి" అని కోరారు.

99% వస్తువులకు పన్ను 5 శాతమే

కొత్త జీఎస్టీవ్యవస్థ పన్ను రేట్లను గురించి ప్రధాని స్వయంగా వివరిస్తున్నట్టుగా మాట్లాడుతూ '12శాతం, 28శాతం పన్ను రేట్లను రద్దు చేశాము. ఇకపై 5 శాతం, 18 శాతం రేట్లు మాత్రమే ఉంటాయి.దేశంలో అమ్మకానికి ఉన్న 99శాతం వస్తువులు 5 శాతం పన్ను రేటు కిందకు వస్తాయి" అని తెలిపారు.ఈ మార్పు మధ్యతరగతి, తక్కు వ ఆదాయ వర్గం, చిన్న వ్యాపారులు ఇలా ప్రతీ ఒక్కరికి ఆర్థికభారాన్ని తగ్గిస్తుందని తెలిపారు. "ఈ సంస్కరణలు మీ జేబులో డబ్బును ఆదా చేస్తాయి. ఈ డబ్బును మీరు మీ కుటుంబం కోసం, మీ పిల్లల చదువు కోసం, లేదా మీ వ్యా పారాన్ని విస్తరించ డానికి ఉపయోగించవచ్చు. ఇది మన 'జీఎస్టీబచత్ ఉత్సవ్'. ఈ దీపావళి, చట్ పూజా సమయం లో స్థానిక ఉత్పత్తులు కొనుగోలు చేయండి, మన ఆర్థికవ్య వస్థను బలోపేతం చేయండి" అని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

డబుల్ ధమాకా: ఆదాయపు పన్ను మినహాయింపు

పండుగ సందర్భంగా ఇంటింటి ఆనందజ్యోతుల ను వెలిగిస్తున్నట్టుగా ప్రధాని మాట్లాడుతూ "ఈ పండుగ సీజన్లో, మేము మీకు ఒక డబుల్ ధమాకా బహుమతిని అందిస్తున్నాము. రేపటి నుండి(సెప్టెంబర్ 22), ఏటా రూ. 12 లక్షల వరక ఆదాయం ఉన్నవారు ఆదాయపు పన్ను నుండి పూర్తిగా మినహాయించబడతారు. ఇది మధ్యతర గతి మరియు నయా మధ్యతరగతి కుటుంబాలు స ఒక గొప్ప ఊరట. మీ ఆదాయం ఇప్పుడు మీ జేబులో "నే ఉ ంటుంది. దీనిని మీ కలలను నెరవేర్చడానికి, మీ కుటుంబ భవిష్యత్తును బలోపేతం చేయడానికి ఉపయో గించండి" అని కోరారు.

ఆత్మనిర్భర్ భారత్ - మన లక్ష్యం

ఆత్మనిర్భర్ భారత్ ప్రాధాన్యతను ప్రధాని తన ప్రసంగం లో ప్రధానంగా ప్రస్తావించారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ "ఇతర దేశాలపై ఆధారపడటం మన దేశానికి శత్రువు, మన యువత, మన రైతులు, మన వ్యాపారులు వీరంతా మన ఆత్మనిర్భర్ భారత్ మూలస్తంభాలు.

మనం 'మేక్ ఇన్ ఇండియా' ద్వారా స్థానిక ఉత్పత్తులను ప్రోత్స హించాలి. ఇటీవల అమెరికా హెచ్1బీ వీసా ఫీజులను పెంచింది, మన చమురు కొనుగోళ్లపై టారిఫ్ లు విధిం చింది. ఈ సవాళ్లను ఎదుర్కొనేందుకు, మనం మన స్వం త ఉత్పత్తులను, మన స్వంత సామర్థ్యాలను బలోపేతం చేయాలి. మన యువత విదేశాలకు వలస వెళ్లడం కాదు, ఇక్కడే ఉద్యోగాలు సృష్టించాలి, ఇక్కడే ఆవిష్కరణలు చేయాలి" అని పిలుపునిచ్చారు.

స్థానిక ఉత్పత్తులకు మద్దతు

కొనుగోళ్లలో స్థానిక ఉత్పత్తులకు పెద్ద పీట వేయాల్సింది గా ప్రజలకు మోడీ పిలుపునిచ్చారు. ఇదే విషయమై మాట్లాడుతూ "ఈ పండుగ సీజన్లో, నేను మీ అందరినీ 'వోకల్ ఫర్ లోకల్' అనే సంకల్పం తీసుకోమని కోరుతు న్నాను. స్థానిక వ్యాపారుల నుండి కొనుగోలు చేయండి. మన హస్తకళాకారులు, చిన్న పరిశ్రమలు, రైతులు వీరం తా మన ఆర్థిక వ్యవస్థకు హృదయం లాంటి వారు. మీ ఒక్క కొనుగోలు వారి జీవితాలను మార్చగలదు, మన దేశాన్ని మరింత బలోపేతం చేస్తుంది" అని విజ్ఞప్తి చేశారు.

ఒక దేశం- ఒక పన్ను' స్వప్నం సాకారం

రాష్ట్రాల సహకారంతో 'ఒక దేశం ఒక పన్ను' అనే స్వప్నం నెరవేరింది. మేము ఈ సంస్కరణలను నెక్స్ జెన్ జీఎస్టీ ద్వారా మరో అడుగు ముందుకు తీసుకెళ్తున్నా ము. రేపటి నుండి, సెప్టెంబర్ 22, 2025 నుండి, కొత్త జీఎస్టీవ్యవస్థ అమలులోకి వస్తుంది" అని తెలిపారు.

ఇది సరికొత్త సానుకూలమైన మార్పు

ప్రజల్లో సరికొత్త ఆత్మ విశ్వాసాన్ని నింపుతున్నట్టుగా ప్రధాని మాట్లాడుతూ "ఈ నవరాత్రి, దీపావళి, చట్ పూజా సమయంలో, మనం కలిసి ఒక కొత్త భారత్ను నిర్మిద్దాం. ఒక ఆత్మనిర్భర్ భారత్ను, సమృద్ధభారత్ను, ఐక్యమైన భారత్ను నిర్మిద్దాం. మీ ఆనందం, మీసమృద్ధి, మీ ఆరోగ్యం ఇవేవా లక్ష్యం. నెక్స్ట్జెన్ జీ ఎస్టీ, ఆదాయపు పన్ను మినహాయింపు అనే ఈ డబుల్ ధమాకా' మీ జీవి తాల్లో సరికొత్త సానుకూలమైన మార్పును తీసుకువ స్తాయని నేను ఆశిస్తున్నాను. మీ అందరికీ ఒకసారి మళ్లీ నవరాత్రి శు భాకాంక్షలు, జై హింద్! జై భారత్!" అని ప్రసంగాన్ని ముగించారు.

హెచ్1 -బీపై అమెరికా తూచ్

లక్ష డాలర్ల ఫీజుపై ట్రంప్ సర్కార్ వెనకడుగు
వార్షిక రుసుం కాదు.. అది వన్ టైమ్ ఫీజు
కొత్త దరఖాస్తులకు మాత్రమే వర్తిస్తుంది
పాతవారికి నో ప్రాబ్లెమ్ : వైట్ హౌస్

వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, వాణిజ్య శాఖ మంత్రి హోవార్డ్ లుట్నిక్ హెచ్-1బీ వీసాపైచేసిన ప్రకటన తీవ్ర గందరగోళం సృష్టించింది. ఈ ప్రకటనలో స్పష్టత లేక పోవడంతో కంపెనీలు తమ ఉద్యోగులను 21వ తేదీ అర్ధరాత్రి కల్లా అమెరికా రావాలని అర్జెంట్ మెసేజ్లు పంపించాయి. దీంతో మన దేశంలో పెద్ద సంఖ్యలో పండుగలకు వచ్చిన వారు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. అసాధారణంగా విమాన ' ఛార్జీలు పెరిగినప్పటికీ టికెట్లు కొని హడావుడిగా అమెరికా వెళ్లారు. దీనిపై తీవ్ర విమర్శలు రావడంతో అమెరికా అధ్యక్ష భవనం వైట్ హౌస్ పలు అంశాలపై స్పష్టత ఇచ్చింది.

వన్ టైమ్ ఫీజు....

హెచ్-1బీ వీసా ఫీజును ట్రంప్ ఒక్క సారిగా లక్షడాలర్లకు పెంచుతూ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్పై సంతకాలు చేశారు. ఇప్పటికే హెచ్-1బీ వీసాలు ఉన్న వారికి కొత్త ఫీజు వర్తించదని వైట్ హౌస్ స్పష్టం చేసింది. ఇది వార్షిక ఫీజు కాదని, ఒకసారి మాత్రమే చెల్లిం చాల్సి ఉంటుం దని స్పష్టత ఇచ్చిం ది. సెప్టెంబర్ 21 కంటే ముందే హెచ్-1బీ వీసా కోసం దరఖాస్తు చేసుకున్న వారికి కూడా ఇది వర్తించదని అమెరికా సిటిజన్ షిప్ అండ్ ఇమిగ్రేషన్ సర్వీసెస్ (యూఎస్సీఐఎస్) స్పష్టం చేసింది. ఇప్పటికే ఆమోదం లభించిన అప్లికేషన్లకు కూడా ఇది వర్తించదని వైట్ హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లీవిట్ వివరణ ఇచ్చారు. హెచ్-1బీ వీసాలు ఉన్నవారు మామూలుగానే అమెరికాకు రాకపోకలు సాగించ వచ్చని, వారిని అమెరికాలోకి రాకుండా నిరోధించరని తెలిపారు. ప్రస్తుత వీసాదారుల ప్రయాణ హక్కులపై కొత్త నిబంధనల ప్రభావం చూపించవని యూఎస్ సీఐఎస్ డైరెక్టర్ జోసఫ్ ఎడ్లో కూడా స్పష్టత ఇచ్చారు. ట్రంప్ సంతకం చేసిన తర్వాత పెంచిన ఫీజు కొత్త వాటికి, రెన్యూవల్చేసుకునే వారికి కూడా వర్తిస్తుందని, ఇవి వార్షిక ఫీజుగా లుట్నిక్ ప్రకటన చేశా రు. ఈ ప్రకటనే టెక్ వర్గాల్లో తీవ్ర ఆందోళనకు గురి చేసింది. హెచ్-1బీ వీసాలపై తీవ్ర గందరగోళం నెలకొన్నందున భారతీయులకు తగిన తగిన సూచనలు ఇచ్చేందుకు వీలుగా భారత దౌత్య కార్యాలయంలో ప్రత్యేకహెల్ప్ లైన్ నెంబర్ ప్లస్ 1-202-550-9931ను ఏర్పాటు చేసింది. ఈ నెంబర్కు ఫోన్ లేదా వాట్సాప్ చేయాలని సూచించింది. మొత్తం అమెరికా జారీ చేసే హెచ్-1బీ వీసాల్లో 71 శాతానికి పైగా భారతీ- యులకే వస్తున్నాయి. అమెరికా ఏటా 85 వేల హెచ్-1బీ వీసాలను జారీ చేస్తోంది. వీటికి అదనంగా అక్కడ చదువుతున్న విద్యా రులకు మరో 20 వేల వీసాలను జారీ చేస్తోంది. 2024 సంవత్సరంలో జారీ చేసిన హెచ్-1బీ వీసాల్లో 64 శాతం కంప్యూ టర్ సంబంధిత రంగాల ఉ ద్యోగులకు దక్కాయి. ఇంజినీరిం గ్, ఆర్కిటెక్చర్, సర్వే రంగాలు 10 శాతంతో రెండో స్థానంలో ఉన్నాయి. విద్యా సంబంధ వీసాలు 6 శాతం ఉన్నాయి. హెచ్-1బీ వీసా ఫీజును భారీగా పెంచడాన్ని గతంలో ట్రంప్కు అత్యంత సన్నిహితులుగా ఉన్న ఎలాన్మస్క్, వివేక్ రామస్వామి గట్టగా వ్యతిరేకిస్తున్నారు. హెచ్-1బీ వీసాలో తీసుకు వచ్చిన మార్పుల మూలంగా మానవతా పరిణామాలు ఏర్పడతా యని, కుటుంబాలపై ప్రతీకూల ప్రభావం పడుతుందని, గ్లోబల్ ఇన్నోవేషన్ ప్రమాదంలో పడుతుందని భారత్ హెచ్చరించింది. ఈ వీసాల విషయంలో అమెరికా స్పష్టంగా ఉందని, టాప్ టాలెంట్ మాత్రమే దేశా నికి కావాలని వాణిజ్య శాఖ మంత్రి లుట్నిక్ స్పష్టం చేశారు. లక్ష డాలర్ల ఫీజును మాత్రం ఆయన గట్టిగా సమర్థించుకు న్నారు. చాలా కంపెనీలు అమెరికన్లను ఉద్యోగాల నుంచి తీసివేసి, చౌకగా వస్తున్నారని విదేశీ ఉద్యోగులను నియమించుకుం టున్నాయని, వీరి కోసం హెచ్-1బీ వీసాలు తీసుకుంటున్నారని ఆరోపించారు.

అమెరికాలో పెరుగుతున్న నిరుద్యోగం...

2003లో అమెరికా టెక్ కంపెనీల్లో ఉన్న ఉద్యోగుల్లో హెచ్-1బీ వీసా ఉన్న వారు 32 శాతంగా ఉంటే, 2025 నాటికి ఇది 65 శాతానికి చేరింది. విదేశీ ఉద్యోగులపై కంపెనీలు భారీ గా ఆధారపడుతున్నాయని ఈ వివరాలతో వెల్లడ వుతోందని ట్రంప్ మద్దతుదారులు ఆరోపిస్తున్నారు.అమెరికా లో ఇటీవల కంప్యూటర్ సైన్స్ గ్రాడ్యు యేట్స్లో నిరు ద్యోగం 6.1 శాతానికి పెరి గింది. కం ప్యూటర్ ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్స్లో నిరుద్యోగం 7.5 తానికి పెరిగింది. మరోవైపు అమెరికా ఉద్యోగులను కంపెనీ పెద్ద సంఖ్యలో లేఆఫ్ చేస్తూ, విదేశీ ఉద్యోగులను తీసుకుం న్నాయన్న ఆరోపణలు ఉన్నాయి. 2025లో ఒక అమెరికా పెనీ 16000 మంది ఉద్యోగులకు తొలగించింది. అదే మయంలో 5,189 హెచ్-1బీ వీసాలకు ఆమోదం పొందిం -. మరో కంపెనీ 2,400 మంది ఉద్యోగులను తొలగించి, 698 హెచ్-1బీ వీసాలు పొందింది. ఇలా హెచ్-1బీ వీసాలు రుగుతున్నందునే ట్రంప్ దీనిపై కఠిన నిర్ణయం తీసుకున్నారని ఆయన మద్దతు దారులు సమర్థించుకుంటు న్నారు. లక్ష డాలర్ల ఫీజు పెట్టడం వల్ల ఒక నుంచి కొత్తగా ంపెనీలు హెచ్-1బీ వీసాల కోసం అప్లయ్ చేసుకోవడం తగ్గుతుందని, అనివార్యంగా అమెరికన్లనే తీసుకోవాల్సి వస్తుందని వీరు చెబుతున్నారు.

అమెరికాకే ఎక్కువ నష్టం : జీటీఆర్ఏ

హెచ్-1బీ వీసా ఫీజును లక్షడాలర్లకు పెంచడం వల్ల ఆ దేశానికే ఎక్కువ నష్టమని గ్లోబల్ ట్రేడ్ రీసెర్చ్ ఇనిషియేటివ్ (జీటీఆర్ఏ) పేర్కొంది. అమెరికాలో భారత ఐటీ సంస్థలు 50 నుంచి80 శాతం వరకు స్థానికులనే ఉ ద్యోగాల్లోకి తీసుకుంటున్నాయని, ఇప్పటి వరకు లక్ష మందికిపైగా అమెరికన్లను నియమించుకున్నాయని పేర్కొంది. ఈ చర్య కొత్త ఉద్యోగాలను సృష్టించదని తెలిపింది. ఐటీ జాబ్స్ 5 సంవత్సరాలకుపైగా అనుభవం ఉన్న మేనేజర్ స్థాయి ఉద్యోగి 1,25,000 నుంచి 1,50,000 డాలర్ల వేతనం అందుకుంటారని, వీసా ఫీజు లక్ష డాలర్లకు చేర్చడం వల్ల కంపెనీలు ఇండియా నుంచి రిమోట్ విధానంలో పని చేయించుకుంటాని, దీని వల్ల స్థానికంగా అమెరికన్లకు ఉద్యోగాలు రాకపోగా, ఇండియాలో ఆఫ్ షోర్లో పని చేసే వారు పెరుగుతారని తెలిపింది. అమెరికా కంపెనీలకు ఖర్చులు పెరగడం వల్ల ఆవిష్కరణలు తగ్గుతాయని జీటీఆర్ఏ స్పష్టం చేసింది.

డయాబెటిస్ ఉన్నవారు కోడిగుడ్లను తినవచ్చా..?

అసలు కోడిగుడ్లను ఎవరు తినకూడదు..?

కోడిగుడ్లను తినడం వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయన్న విషయం అందరికీ తెలిసిందే. కోడిగుడ్లను చాలా మంది ఇష్టంగా తింటుంటారు. వీటితో అనేక రకాల వంటలను కూడా చేస్తుంటారు. కోడిగుడ్లలో మన శరీరానికి కావల్సిన దాదాపు అన్ని పోషకాలు ఉంటాయి. అందుకనే గుడ్లను సంపూర్ణ పౌష్టికాహారంగా పోషకాహార నిపుణులు చెబుతుంటారు. అయితే కోడిగుడ్లను తినే విషయంలో చాలా మందికి అనేక సందేహాలు ఉంటాయి. కోడిగుడ్లను అసలు ఎవరు తినకూడదు..? షుగర్ ఉన్నవారు గుడ్లను తినవచ్చా..? కోడిగుడ్లను ఎంత మోతాదులో తినాలి..? వీటిని అధికంగా తింటే ఎలాంటి దుష్పరిణామాలు కలుగుతాయి..? అన్న విషయాలపై చాలా మందికి సందేహాలు వస్తుంటాయి. ఇక వీటికి నిపుణులు ఏమని సమాధానాలు చెబుతున్నారో ఇప్పుడు తెలుసుకుందాం.

డయాబెటిస్ ఉంటే..?

డయాబెటిస్ ఉన్నవారు కోడిగుడ్లను తినాలా.. వద్దా.. అని సందేహిస్తుంటారు. అయితే డయాబెటిస్ ఉన్నప్పటికీ కోడిగుడ్లను తినవచ్చు. మానేయాల్సిన పనిలేదు. కానీ మోతాదులోనే తినాలి. కోడిగుడ్డులో ఉండే పచ్చ సొన తీసేసి తినాల్సి ఉంటుంది. లేదంటే శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిలు పెరుగుతాయి. దీంతో ఇన్సులిన్ నిరోధకత ఏర్పడుతుంది. ఫలితంగా షుగర్ లెవల్స్ పెరుగుతాయి. కనుక డయాబెటిస్ ఉన్నవారు కోడిగుడ్లను తినే విషయంలో జాగ్రత్తలను పాటించాల్సి ఉంటుంది. అమెరికన్ డయాబెటిస్ అసోసియేషన్ (ఏడీఏ) చెబుతున్న ప్రకారం ఆరోగ్యవంతమైన వ్యక్తి రోజుకు 2 గుడ్లను తినవచ్చు. లేదా వారంలో 7 నుంచి 12 గుడ్ల వరకు తినవచ్చు. కానీ డయాబెటిస్ ఉన్నవారు మాత్రం రోజూ ఒక గుడ్డును తిన్నా అందులోని పచ్చ సొనను తీసి తినాల్సి ఉంటుంది.

ఎవరు తినకూడదు..?

కోడగుడ్లలో హై క్వాలిటీ ప్రోటీన్లు అధికంగా ఉంటాయి. అనేక విటమిన్లు, మినరల్స్ కూడా సమృద్ధిగాలభిస్తాయి. కనుక కోడిగుడ్లను తింటే అనేక ప్రయోజనాలను పొందవచ్చు. కోడిగుడ్లలో ఉండే ప్రోటీన్లు కడుపు నిండిన భావనను కలిగిస్తాయి. దీని వల్ల ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. షుగర్ లెవల్స్ నియంత్రణలో ఉండేలా చేస్తుంది. ఇక గుండె సంబంధిత సమస్యలు ఉన్నవారు కోడిగుడ్లను అసలు తినకూడదు. ఎందుకంటే రక్త నాళాల్లో క్లాట్స్ ఏర్పడే అవకాశం ఉంటుంది. ఇది మళ్లీ హార్ట్ ఎటాక్ కు దారి తీయవచ్చు. కనుక గుండె సమస్యలు ఉన్నవారు గుడ్లను తినకూడదు, లేదా డాక్టర్ సూచన మేరకు తినాల్సి ఉంటుంది.

పోషకాలు అధికం..

అలర్జీలు ఉన్నవారికి కొన్ని రకాల ఆహారాలు పడవు. సోయా అలర్జీలు ఉన్నవారికి కోడిగుడ్లు పడవు. కనుక అలాంటి వారు కూడా కోడిగుడ్లను తినకడూదు. అధిక కొలెస్ట్రాల్ సమస్యతో బాధపడుతున్నవారు కూడా గుడ్లకు దూరంగా ఉండాల్సి ఉంటుంది. లేదంటే గుండెపై భారం పడి స్ట్రోక్స్ వచ్చే ప్రమాదం ఉంటుంది. ఒక మీడియం సైజ్ కోడిగుడ్డును తినడం వల్ల మనకు 72 క్యాలరీల శక్తి లభిస్తుంది. 6 గ్రాముల ప్రోటీన్లు, 5 గ్రాముల కొవ్వులు, 186 మిల్లీగ్రాముల కొలెస్ట్రాల్ లభిస్తాయి. అలాగే విటమిన్ బి12, డి, బి2, సెలీనియం, కోలిన్ వంటి పోషకాలు గుడ్లలో అధికంగా ఉంటాయి. ఆరోగ్యవంతులు అయినా సరే కోడిగుడ్లను మోతాదులోనే తినాలి. అధికంగా తింటే శరీరంలో కొలెస్ట్రాల్ పెరిగిపోతుంది. అలర్జీలు వచ్చే అవకాశాలు ఉంటాయి. జీర్ణశక్తి మందగిస్తుంది. సాల్మొనెల్లా బ్యాక్టీరియా బారిన పడి ఫుడ్ పాయిజనింగ్ అయ్యే అవకాశాలు ఉంటాయి. కనుక కోడిగుడ్లను తినే వారు ఈ జాగ్రత్తలను పాటిస్తూ వాటిని తింటే ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉండాలంటే ఏ ఆహారాలను తినాలి..? వేటిని తినకూడదు..?

మన శరీరంలో జీర్ణ వ్యవస్థను రెండో మెదడుగా పిలుస్తారు. ఎందుకంటే మెదడుకు, జీర్ణ వ్యవస్థకు నేరుగా సంబంధం ఉంటుంది. మనం ఎంత ఆహారం తినాలి.. వేటిని తినకూడదు.. అనే సంకేతాలను మన మెదడు జీర్ణ వ్యవస్థకు పంపిస్తుంది. కానీ మనం వాటిని పూర్తిగా అర్థం చేసుకోవడం లేదు. కనుకనే ఆహారపు అలవాట్లు మారిపోయి జీర్ణ వ్యవస్థపై ప్రభావం పడుతోంది. ఇక మన శరీరంలో రోగ నిరోధక వ్యవస్థ అనేది శరీరం మొత్తానికి ఎల్లప్పుడూ రక్షణ కవచంలా పనిచేస్తుంది. కానీ రోగ నిరోధక వ్యవస్థ సరిగ్గా పనిచేయాలన్నా కూడా జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉండాలి. కనుక జీర్ణ వ్యవస్థకు ప్రాముఖ్యత ఇవ్వాల్సి ఉంటుంది. మనం తినే ఆహారాలు, తాగే ద్రవాలపై నియంత్రణ ఉండాలి. ఆహారపు అలవాట్లను మార్చుకోవాలి. దీంతో జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుకోగలుగుతాము. ఎలాంటి రోగాలు రాకుండా అడ్డుకోవచ్చు. ఇక అందుకు ఏయే ఆహారాలు పనిచేస్తాయో ఇప్పుడు తెలుసుకుందాం.

ప్రో బయోటిక్ ఆహారాలు..

జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉండేందుకు గాను ప్రో బయోటిక్ ఆహారాలను అధికంగా తీసుకోవాల్సి ఉంటుంది. ప్రో బయోటిక్ ఆహారాలను తీసుకోవడం వల్ల జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. ప్రో బయోటిక్ ఆహారాల విషయానికి వస్తే వాటిల్లో పెరుగు మొదటి స్థానంలో నిలుస్తుందని చెప్పవచ్చు. పెరుగును చాలా మంది తింటారు. ఇందులో ప్రోటీన్లు సైతం అధికంగా ఉంటాయి. అయితే పెరుగును తినడం వల్ల జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. కానీ కొందరు పెరుగులో చక్కెర కలిపి తింటారు. అలా ఎట్టి పరిస్థితిలోనూ తినకూడదు. కేవలం ఉప్పుతో మాత్రమే తినాలి. చక్కెరతో పెరుగును కలిపి తినడం వల్ల జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియాకు హాని జరుగుతుంది. చెడు బ్యాక్టీరియా పెరుగుతుంది. కనుక పెరుగుతో చక్కెర కలపకుండానే తినాల్సి ఉంటుంది. అప్పుడు ఎలాంటి జీర్ణ సమస్యలు రాకుండా చూసుకోవచ్చు.

ఓట్స్, యాపిల్స్..

కొంబుచా అనే ఓ ప్రత్యేకమైన హెర్బల్ టీ కూడా ప్రో బయోటిక్స్ జాబితాకు చెందుతుంది. ఈ టీని రోజూ తాగుతున్నా కూడా జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. పైగా ఈ టీని సేవిస్తుంటే రోగ నిరోధక శక్తి సైతం పెరుగుతుంది. ఊరగాయలను ఆహారంలో భాగం చేసుకున్నా కూడా జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. అయితే వీటిని స్వల్ప మోతాదులో తినాల్సి ఉంటుంది. మరీ అతిగా తినకూడదు. అలాగే వెల్లుల్లి, ఉల్లిపాయలు కూడా జీర్ణ వ్యవస్థకు మేలు చేస్తాయి. జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందేలా చేస్తాయి. దీంతో జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. అరటి పండ్లలో రెసిస్టెంట్ స్టార్చ్ ఉంటుంది. ఇది జీర్ణ వ్యవస్థకు మేలు చేస్తుంది. రోజూ ఒక అరటి పండును తింటున్నా కూడా ఉపయోగం ఉంటుంది. జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉండాలంటే ఓట్స్‌ను కూడా తినవచ్చు. యాపిల్స్ కూడా ఎంతో మేలు చేస్తాయి. ఇవి ప్రీ బయోటిక్ ఆహారంగా పనిచేస్తాయి. జీర్ణ వ్యవస్థలో ఉండే మంచి బ్యాక్టీరియాకు కావల్సిన శక్తిని అందిస్తాయి. దీంతో జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది.

వేటిని తినకూడదు..?

బీన్స్, పప్పు దినుసులు, శనగల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇవి జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయం చేస్తాయి. అవిసె గింజలను తింటున్నా కూడా ఉపయోగం ఉంటుంది. రోజూ గుప్పెడు మోతాదులో అవిసె గింజలను కాస్త వేయించి తినవచ్చు. సాయంత్రం సమయంలో స్నాక్స్ రూపంలో వీటిని తింటే మేలు జరుగుతుంది. మటన్ బోన్స్ సూప్ కూడా జీర్ణ వ్యవస్థకు మేలు చేస్తుంది. ఇందులో కొల్లాజెన్ ఉంటుంది. ఇది జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉండేలా చేస్తుంది. ఇక జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉండాలంటే తీసుకోకూడని ఆహారాలు ఏమిటో ఇప్పుడు చూద్దాం. అత్యధిక చక్కెర కలిగిన ఆహారాలు, కృత్రిమ స్వీటెనర్లు, మద్యం, వేపుళ్లు, కొవ్వు కలిగిన ఆహారాలు, నూనె పదార్థాలను తినకూడదు. ఇవి జీర్ణ వ్యవస్థకు ఎంతో హాని చేస్తాయి. ఇలా ఆహారాల విషయంలో జాగ్రత్తలను పాటిస్తే జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు.

బీట్ రూట్ ఆకులను కూడా తినవచ్చని మీకు తెలుసా..?

వీటితో ఎలాంటి లాభాలు కలుగుతాయంటే..?

బీట్‌రూట్‌ను తినడం వల్ల ఎన్నో ఆరోగ్యకరమైన ప్రయోజనాలు కలుగుతాయన్న విషయం అందరికీ తెలిసిందే. బీట్ రూట్ మనకు ఏడాది పొడవునా అన్ని సీజన్లలోనూ లభిస్తుంది. బీట్ రూట్‌ను నేరుగా తినవచ్చు లేదా జ్యూస్ రూపంలో అయినా తీసుకోవచ్చు. బీట్ రూట్‌తో కొందరు వంటలు కూడా చేస్తుంటారు. అయితే కేవలం బీట్ రూట్ మాత్రమే కాదు, దీని ఆకులు కూడా మనకు ఎన్నో ఆరోగ్యకరమైన ప్రయోజనాలను అందిస్తాయి. బీట్ రూట్‌ను కొన్ని సార్లు మనం ఆకులతో సహా చూసి ఉంటాం. కానీ చాలా మందికి తెలియక ఆకులను తీసేస్తుంటారు. అయితే ఈ ఆకుల్లోనూ ఎన్నో ఔషధ గుణాలు ఉంటాయి. బీట్ రూట్ ఆకులను కూడా మనం తినవచ్చు. వీటినే బీట్ గ్రీన్స్ అని కూడా పిలుస్తారు. ఇవి అనేక పోషక విలువలను కలిగి ఉంటాయి. బీట్ రూట్ ఆకులను ఆహారంలో భాగం చేసుకుంటే అనేక లాభాలు కలుగుతాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.

పోషకాలు అధికం..

బీట్ రూట్ ఆకుల్లో విటమిన్ కె అధికంగా ఉంటుంది. ఇది గాయాలు అయినప్పుడు రక్తం త్వరగా గడ్డ కట్టేలా చేస్తుంది. దీంతో తీవ్ర రక్త స్రావం జరగకుండా చూస్తుంది. విటమిన్ కె వల్ల ఎముకలు దృఢంగా మారి ఆరోగ్యంగా ఉంటాయి. ఈ ఆకుల్లో ఉండే విటమిన్ ఎ కంటి చూపును మెరుగు పరుస్తుంది. రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. వీటిల్లో ఉండే విటమిన్ సి యాంటీ ఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. ఇది రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తుంది. చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. బీట్ రూట్ లాగే వాటి ఆకుల్లోనూ ఐరన్ అధికంగా ఉంటుంది. ఇది రక్తహీనత తగ్గేలా చేస్తుంది. ఈ ఆకుల్లో ఉండే క్యాల్షియం ఎముకలను ఆరోగ్యంగా మారుస్తుంది. బీట్ రూట్ ఆకుల్లోని మెగ్నిషియం కండరాలకు, నాడులకు బలాన్ని అందిస్తుంది. దీని వల్ల కండరాలు ప్రశాంతంగా మారుతాయి. కండరాల నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. బీట్ రూట్ ఆకుల్లో ఉండే పొటాషియం బీపీని నియంత్రిస్తుంది. దీని వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది.

కళ్లు, జీర్ణ వ్యవస్థ ఆరోగ్యానికి..

బీట్ రూట్ ఆకుల్లోనూ యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ముఖ్యంగా ఫ్లేవనాయిడ్స్, ఫినోలిక్ సమ్మేళనాలు అధికంగా ఉంటాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడిని, వాపులను తగ్గిస్తాయి. దీంతో గుండె జబ్బులు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా చూసుకోవచ్చు. బీట్ రూట్ ఆకులను తినడం వల్ల లుటీన్, జియాజాంతిన్ అనే పోషకాలు లభిస్తాయి. ఇవి కళ్లను ఆరోగ్యంగా ఉంచుతాయి. కళ్లలో శుక్లాలు ఏర్పడకుండా చూస్తాయి. దీని వల్ల వృద్ధాప్యంలోనూ కళ్లకు ఎలాంటి ఇబ్బంది ఉండదు. బీట్ రూట్ ఆకుల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. ఫైబర్ వల్ల మలబద్ధకం తగ్గుతుంది. పొట్ట నిండుగా ఉన్న భావన కలుగుతుంది. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది.

జాగ్రత్తలు తప్పనిసరి..

బీట్ రూట్ ఆకులను నేరుగా తినవచ్చు లేదా వండుకుని కూడా తినవచ్చు. ఇవి కాస్త మట్టి రుచి, వాసనను కలిగి ఉంటాయి. కానీ ఈ ఆకులు అద్భుతమైన ప్రయోజనాలను అందిస్తాయి. బీట్ రూట్ ఆకులను వండేముందు లేదా నేరుగా తినేముందు శుభ్రంగా కడగాల్సి ఉంటుంది. బీట్ రూట్ ఆకుల రుచి కాస్త పాలకూరను పోలి ఉంటుందని చెప్పవచ్చు. బీట్ రూట్ ఆకులను ఇతర కూరగాయలతో కలిపి కూడా వండుకోవచ్చు. సలాడ్స్‌లోనూ వేసి తినవచ్చు. సూప్‌లు, స్మూతీల వంటి వాటిలోనూ వేసి తీసుకోవచ్చు. బీట్ రూట్ ఆకులను 100 గ్రాములు తింటే కేవలం 22 క్యాలరీలే లభిస్తాయి. పిండి పదార్థాలు 4.3 గ్రాములు, ఫైబర్ 3.7 గ్రాములు, ప్రోటీన్లు 2.2 గ్రాములు ఉంటాయి. అలాగే విటమిన్లు కె, ఎ, సిలతోపాటు క్యాల్షియం, ఐరన్, మెగ్నిషియం, పొటాషియం కూడా అధిక మొత్తాల్లో ఉంటాయి. ఇక బీట్ రూట్ ఆకుల్లో ఆగ్జలేట్స్ అధికంగా ఉంటాయి కనుక కిడ్నీ స్టోన్లు, గాల్ బ్లాడర్ స్టోన్లు ఉన్నవారు ఈ ఆకులను తినకూడదు. ఇలా పలు జాగ్రత్తలను పాటిస్తూ బీట్ రూట్ ఆకులను తింటుటే అనేక లాభాలను పొందవచ్చు.

యవ్వనంలో చేతులు వణకడం ప్రమాదకరమా?

సాధారణంగా చలికాలంలో చేతులు వణకడం మనం చూస్తుంటాం. అంతేకాకుండా.. భయం , ఆందోళనను ఎదుర్కొన్నప్పుడు కూడా కొంతమందికి చేతులు వణుకుతుంటాయి. అయితే, మరికొందరికి మాత్రం అలాంటి కారణాలు లేకపోయినా కూడా కొన్నిసార్లు చేతులు వణికిపోతాయి. అయితే, చేతులు అలా ఎందుకు వణుకుతాయి? యవ్వనంలో చేతులు వణకడం ప్రమాదకరమా? ఈ విషయంపై నిపుణులు ఏం చెబుతున్నారో ఇప్పుడు తెలుసుకుందాం..

ఎసెన్షియల్ ట్రెమర్

వైద్యుల అభిప్రాయం ప్రకారం, చిన్న వయసులోనే చేతులు వణకడాన్ని ఎసెన్షియల్ ట్రెమర్ అని అంటారు. ఇది నాడీ సంబంధిత సమస్యగా పరిగణిస్తారు. దీని వలన శరీరంలోని కొన్ని భాగాలు, ముఖ్యంగా చేతులు, తల లేదా గొంతు వణుకుతాయి. ఇది పార్కిన్సన్స్ వ్యాధి వంటి పరిస్థితుల నుండి భిన్నంగా ఉంటుంది, కానీ ప్రారంభ లక్షణాలు ఒకేలా ఉంటాయి. అత్యంత సాధారణ లక్షణం తరచుగా చేతులు వణకడం, ముఖ్యంగా మీరు ఏదైనా పట్టుకున్నప్పుడు, రాస్తున్నప్పుడు లేదా తినేటప్పుడు చేతులు వణకుతాయి.

ఈ వ్యాధి ఎందుకు వస్తుంది?

ఈ వ్యాధికి ఖచ్చితమైన కారణం ఇంకా తెలియలేదు. కానీ, పరిశోధన ప్రకారం.. ఈ వ్యాధి జన్యుపరమైన కారణాల వల్ల కుటుంబంలో వ్యాప్తి చెందుతుంది (అంటే తల్లిదండ్రులకు ఇది ఉంటే, పిల్లలకు కూడా రావచ్చు).

కండరాల కదలికను నియంత్రించే మెదడు భాగంలో అసమతుల్యత ఉన్నా ఈ వ్యాధి వచ్చే అవకాశం ఉంది.

ఒత్తిడి, నిద్ర లేకపోవడం, అలసట ఈ వ్యాధిని మరింత పెంచుతాయి.

లక్షణాలు

ముఖ్యంగా పని చేస్తున్నప్పుడు అదుపు లేకుండా చేతులు ఊపడం.

తల లేదా గొంతు ఊపడం.

వస్తువులను పట్టుకోవడంలో ఇబ్బంది పడడం.

సరిగా రాయలేకపోవడం.

ఒత్తిడి లేదా అలసట కారణంగా చేతులు వణకుతాయి.

ఇది ప్రమాదకరమా?

ఎసెన్షియల్ ట్రెమర్ అనేది నేరుగా ప్రాణాంతక వ్యాధి కాదు, కానీ ఇది క్రమంగా జీవన నాణ్యతను దెబ్బతీస్తుంది

మనం చేసే పనిని ప్రభావితం చేస్తుంది.

తినడం, తాగడం, రాయడం కష్టంగా అనిపిస్తుంది.

ఆత్మవిశ్వాసం తగ్గుతుంది.

దీర్ఘకాలంలో ఇది మానసిక ఒత్తిడి, నిరాశకు కూడా కారణమవుతుంది.

చేతులు తరచుగా వణుకుతుంటే, రోజువారీ కార్యకలాపాలకు అంతరాయం కలిగిస్తుంటే, లేదా కుటుంబంలో ఎవరికైనా పార్కిన్సన్స్ వ్యాధి ఉన్నట్లైతే లేదా నాడీ సంబంధిత సమస్య ఉంటే, మీరు వెంటనే న్యూరాలజిస్ట్‌ను సంప్రదించడం ముఖ్యం. యవ్వనంలో చేతి వణుకు సాధారణ అలసట లేదా బలహీనత కాకపోవచ్చు. ప్రాణాంతకం కాకపోయినా, వెంటనే చికిత్స తీసుకోవడం మంచిది. కాబట్టి, మీరు ఈ లక్షణాలతో ఇబ్బంది పడుతుంటే, వెంటనే వైద్యుడిని సంప్రదించండి.

మానేరు జనత
తెలుగు దినపత్రిక ఇది జనం గొంతుక
www.epaperjanathadaily.in
సోమవారం 22 సెప్టెంబర్ 2025

భారత్ జైత్రయాత్ర

భారత్ చేతిలో మళ్లీ చిత్తయిన పాక్
అభిషేక్, గిల్ వీరబాదుడు
బంతితో మెరిసిన దూబె
ఫర్హాన్ అర్ధ శతకం వృథా

ఆసియా కప్‌లో టైటిల్ ఫేవరేట్‌గా బరిలోకి దిగిన భారత జట్టు జైత్రయాత్ర కొనసాగుతున్నది. గ్రూప్ దశలో అజేయంగా ఉన్న టీమ్‌ఇండియా.. సూపర్-4లో చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌ను ఈ టోర్నీలో రెండోసారి ఓడించి ఫైనల్ దిశగా ముందడుగు వేసింది. భారత ఫీల్డింగ్ వైఫల్యాలతో గత మ్యాచ్ కంటే ఈసారి ప్రత్యర్థి ఎదుట కాస్త పోరాడగలిగే లక్ష్యాన్ని నిలిపిన పాక్.. బౌలింగ్‌లో మాత్రం తేలిపోయింది. అభిషేక్ శర్మ, శుభ్‌మన్ గిల్ విధ్వంసకర ఆటతో పాక్ బౌలింగ్‌ను బెంబేలెత్తించారు. ఈ మ్యాచ్‌లోనూ భారత్ 'నో షేక్ హ్యాండ్' విధానాన్నే కొనసాగించింది.

దుబాయ్: ఆసియా కప్‌లో ఓటమన్నదే లేకుండా సాగుతున్న భారత్ మరో అద్భుత విజయాన్ని నమోదుచేసింది. దాయాది పాకిస్థాన్‌తో ఆదివారం దుబాయ్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో పాక్ నిర్దేశించిన 172 పరుగుల లక్ష్యాన్ని టీమ్‌ఇండియా.. 18.5 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి బాదేసింది. ఓపెనర్లు అభిషేక్ శర్మ (39 బంతుల్లో 74, 6 ఫోర్లు, 5 సిక్స్‌లు), శుభ్‌మన్ గిల్ (28 బంతుల్లో 47, 8 ఫోర్లు) దూకుడుతో భారత్ చేతిలో పాక్‌కు వరుసగా రెండో ఓటమి తప్పలేదు.

తొలుత బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్..

20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 171 రన్స్ చేసింది. సాహిబ్‌జాదా ఫర్హాన్ (45 బంతుల్లో 58, 5 ఫోర్లు, 3 సిక్స్‌లు) అర్ధ శతకంతో ఆ జట్టును ఆదుకున్నాడు. శివమ్ దూబె (2/33), కుల్‌దీప్ యాదవ్ (1/31) పాక్‌ను కట్టడిచేశారు. ఈ టోర్నీలో భారత్ తమ తదుపరి మ్యాచ్‌ను బుధవారం బంగ్లాదేశ్‌తో ఆడనుంది.

ఓపెనర్ల వీరవిహారం

20 ఓవర్లలో 172 పరుగుల లక్ష్యం టీ20లలో మరీ సులువైనదేం కాదు. కానీ అభిషేక్, గిల్ ఒకరిని మించి ఒకరు పాక్ బౌలర్లను వంతులు వేసుకుని మరీ బాదడంతో లక్ష్యం తేలికైపోయింది. షాహీన్ తొలి ఓవర్లో మొదటి బంతికే లెగ్ స్టంప్ మీదుగా సిక్స్ కొట్టిన అభిషేక్ తన ఉద్దేశమేంటో చెప్పకనే చెప్పాడు. గిల్ కూడా అయూబ్ రెండో ఓవర్లో షార్ట్ ఫైన్, ఎక్స్‌ట్రా కవర్స్ మీదుగా రెండు బౌండరీలు రాబట్టాడు. ఆ తర్వాత అఫ్రిది ఓవర్లోనూ రెండు ఫోర్లు కొట్టాడు. అబ్రార్ 3వ ఓవర్లో అభిషేక్ 4,6 బాదగా అయూబ్ 6వ ఓవర్లో గిల్ మరో రెండు ఫోర్లు సాధించాడు. 7వ ఓవర్లో అబ్రార్‌ను రెండు భారీ సిక్సర్లతో అరుసుకున్న అభిషేక్.. అయూబ్ బౌలింగ్‌లో బౌండరీతో 24 బంతుల్లోనే హాఫ్ సెంచరీని పూర్తిచేశాడు.

ఈ ఇద్దరి దూకుడుతో 8.4 ఓవర్లలోనే భారత్ వంద పరుగుల మైలురాయిని దాటింది. విజయం దిశగా సాఫీగా సాగుతున్న క్రమంలో ఫహీమ్ 9వ ఓవర్లో గిల్‌ను క్లీన్‌బౌల్డ్ చేయడంతో 105 పరుగుల తొలి వికెట్ భాగస్వామ్యానికి తెరపడింది. హరీస్ రౌఫ్ వేసిన ఆ తర్వాతి ఓవర్లో కెప్టెన్ సూర్య డకౌట్ అయ్యాడు. అబ్రార్ 13వ ఓవర్లో భారీ షాట్ ఆడబోయిన అభిషేక్.. లాంగాన్ వద్ద రౌఫ్‌కు క్యాచ్ ఇచ్చాడు. 17వ ఓవర్లో శాంసన్ (17)ను రౌఫ్ బౌల్డ్ చేయడంతో మ్యాచ్‌లో కాస్త ఉత్కంఠ రేగింది. కానీ తిలక్ వర్మ (19 బంతుల్లో 30లి, 2 ఫోర్లు, 2 సిక్స్‌లు), హార్దిక్ పాండ్యా (7లి) గెలుపు లాంఛనాన్ని పూర్తిచేశారు.

దూకుడుగా ప్రారంభించి..

మొదట బ్యాటింగ్ చేసిన పాక్ ఇన్నింగ్స్‌ను దూకుడుగానే మొదలెట్టింది. బుమ్రా రెండో ఓవర్‌లో ఫకార్ జమాన్ (15) రెండు బౌండరీలు కొట్టాడు. హార్దిక్ మూడో ఓవర్లోనూ ఫోర్ కొట్టిన అతడు.. మూడో బంతికి కీపర్‌కు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. ఇన్నింగ్స్ మూడో బంతికే హార్దిక్ బౌలింగ్‌లో థర్డ్‌మ్యాన్ వద్ద అభిషేక్ క్యాచ్ నేలపాలు చేయడంతో బతికిపోయిన ఫర్హాన్ బాదే బాధ్యతను తీసుకున్నాడు.

బుమ్రా వేసిన 4, 5వ ఓవర్లలో రెండేసి ఫోర్లు బాదిన అతడు.. వరుణ్ 8వ ఓవర్లో సిక్స్ కొట్టాడు. గత మూడు మ్యాచ్‌లలో సున్నాలు చుట్టిన అయూబ్ (21) ఈ మ్యాచ్‌లో మరీ ధాటిగా ఆడకపోయినా ఫర్హాన్‌కు అండగా నిలిచాడు. రెండో వికెట్‌కు ఫర్హాన్‌తో 72 రన్స్ జోడించాడు. అక్షర్ పదో ఓవర్లో మిడ్ వికెట్ మీదుగా సిక్స్ కొట్టిన ఫర్హాన్ 34 బంతుల్లో అర్ధ శతకాన్ని సాధించాడు.

నిలువరించిన దూబె

10 ఓవర్లలో పాక్ స్కోరు 91/1. వాళ్ల జోరు చూస్తే భారీ స్కోరు ఖాయమే అనిపించింది. కానీ దూబె రాకతో పాక్ బ్యాటింగ్ జోరుకు బ్రేక్‌పడింది. చివరి 60 బంతుల్లో ఆ జట్టు 4 వికెట్లు కోల్పోయి 80 పరుగులే చేయగలిగింది. 11వ ఓవర్‌లో దూబె.. అయూబ్‌ను ఔట్ చేసి భారత్‌కు బ్రేక్ ఇచ్చాడు. 14వ ఓవర్‌లో కుల్‌దీప్.. తొలి బంతికే హుస్సేన్ తలాత్ (10)ను ఔట్ చేశాడు. మరుసటి ఓవర్లో దూబె.. ఫర్హాన్‌నూ బోల్తా కొట్టించాడు. కెప్టెన్ సల్మాన్ అఘా (17లి), నవాజ్ (21) వేగంగా ఆడలేకపోయారు. ఆఖర్లో ఫహీమ్ అష్రఫ్ (20లి) మెరుపులు మెరిపించాడు.

బీసీసీఐ అధ్యక్షుడిగా మిథున్ మన్హాస్?

నామినేషన్ దాఖలు.. అధికారిక ప్రకటనే తరువాయి!

ముంబై: భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ)కి కొత్త అధ్యక్షుడిగా ఎవరూ ఊహించని పేరు రేసులోకి వచ్చింది. ఇంతవరకూ టీమ్‌ఇండియా తరఫున ఒక్క అంతర్జాతీయ మ్యాచ్ కూడా ఆడని ఫస్ట్‌క్లాస్ క్రికెటర్, ఢిల్లీకి చెందిన మిథున్ మన్హాస్ పేరు అధ్యక్ష రేసులో ప్రముఖంగా వినిపిస్తున్నది. సౌరవ్ గంగూలీ, హర్భజన్ సింగ్, కిరణ్ మోరేతో పాటు ఒకదశలో సచిన్ టెండూల్కర్ కూడా బీసీసీఐ అధ్యక్షుడు అవనున్నారంటూ వార్తలు వచ్చినా అనూహ్యంగా మన్హాస్ ఆ స్థానాన్ని దక్కించుకోనున్నట్టు బోర్డు వర్గాల వినికిడి.

ఈనెల 28న ముంబైలో జరుగబోయే ఏజీఎంలో బోర్డు అధ్యక్ష, ఇతర పదవులకు ఎన్నికలు జరుగనుండగా నామినేషన్ దాఖలుకు ఆదివారం (సెప్టెంబర్ 21) చివరి రోజు కావడంతో మన్హాస్ ఆ ప్రక్రియను పూర్తిచేశాడు. అధ్యక్ష పదవికి మన్హాస్ ఒక్కడే నామినేషన్ వేసినట్టు సమాచారం. ఏజీఎం ముగిశాక బీసీసీఐ 37వ అధ్యక్షుడిగా మిథున్ పేరును అధికారికంగా ప్రకటించడం లాంఛనమే అని తెలుస్తున్నది. బీసీసీఐ తాత్కాలిక అధ్యక్షుడు రాజీవ్ శుక్లా కూడా ఈ విషయాన్ని ఖాయం చేశారు. 'అధ్యక్ష పదవికి మిథున్, ఉపాధ్యక్షుడిగా నేను, ట్రెజరర్‌గా రఘురామ్ భట్ పోటీ చేస్తున్నాం' అని ఆయన స్పష్టం చేయడం గమనార్హం.

కేంద్ర పెద్దల ఓటు అతడికే..

శనివారం రాత్రి ఢిల్లీలో ఒక కేంద్ర మంత్రి నివాసంలో ముగిసిన సమావేశంలో రాజీవ్ శుక్లా, బీసీసీఐ సెక్రటరీ దేవ్‌జిత్ సైకియా, ఐపీఎల్ చైర్మన్ అరుణ్ ధుమాల్ హాజరవగా అక్కడే మన్హాస్ పేరు ఖరారైనట్టు బోర్డు వర్గాలు తెలిపాయి. కేంద్ర ప్రభుత్వ పెద్దలు సైతం మన్హాస్‌కే ఓటు వేసినట్టు వార్తలు వస్తున్నాయి. కర్నాటక రాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ (కేఎస్‌సీఏ) అధ్యక్షుడు రఘురామ్ భట్ పేరు కూడా అధ్యక్ష రేసులో వినిపించినా అతడు ట్రెజరర్‌గా నామినేషన్ దాఖలు చేశాడు.

రన్నరప్‌తో సరి..

ఫైనల్‌లో మళ్లీ తడబడ్డ సాత్విక్ జోడీ

షెన్‌జెన్ (చైనా): ఈ సీజన్‌లో తొలి టైటిల్ వేటలో ఉన్న భారత అగ్రశ్రేణి జోడీ సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ శెట్టికి మరోసారి నిరాశే ఎదురైంది. వరుసగా రెండో టోర్నీలో ఫైనల్ చేరిన ఈ ద్వయం.. చైనా మాస్టర్స్ సూపర్-750 టోర్నీలోనూ రన్నరప్‌తోనే సరిపెట్టుకోవాల్సి వచ్చింది. ఆదివారం ఇక్కడ జరిగిన పురుషుల డబుల్స్‌లో ఎనిమిదో సీడ్ భారత జోడీ.. 19-21, 15-21తో టాప్ సీడ్ కిమ్ వోన్ హూ-సియో సియాంగ్ జే (కొరియా) చేతిలో పరాభవం పాలైంది.

45 నిమిషాల్లో ముగిసిన పోరులో ప్రపంచ నెంబర్ వన్ కొరియా జంట వరుస గేమ్స్‌లో భారత ద్వయాన్ని ఓడించి టైటిల్ ఎగురేసుకుపోయింది. ఈ సీజన్‌లో ఇప్పటికే 9వ ఫైనల్ ఆడుతూ ఆరు టైటిల్స్ సాధించిన కొరియన్ జోడీ.. తాజాగా మరో టైటిల్‌ను తమ ఖాతాలో వేసుకుంది. తొలి గేమ్ ఆరంభంలో ఆధిపత్యం చేతులు మారినా 17-17తో స్కోర్లు సమం కాగా చిరాగ్ చేసిన తప్పిదం కొరియాకు ఆధిక్యాన్ని అందించి గేమ్‌ను దక్కించుకునేలా చేసింది. రెండో గేమ్‌లోనూ 9-9తో రెండు జంటలూ సమంగా నిలిచినా భారత ద్వయం చేసిన తప్పిదాలను తమకు అనుకూలంగా మలుచుకున్న కిమ్-సియో జోడీ టైటిల్‌ను దక్కించుకుంది.

యువ భారత్ బోణీ

బ్రిస్బేన్: ఆస్ట్రేలియా పర్యటనలో ఉన్న భారత అండర్-19 జట్టు మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో శుభారంభం చేసింది. ఆస్ట్రేలియా అండర్-19 జట్టుతో జరిగిన తొలి వన్డేలో భారత కుర్రాళ్లు ఏడు వికెట్ల తేడాతో విజయం సాధించారు. మొదట బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా.. 50 ఓవర్లలో 225/9 స్కోరు చేసింది. ఛేదనను భారత్ 30.3 ఓవర్లలోనే 3 వికెట్లు మాత్రమే కోల్పోయి దంచేసింది. అభిగ్యాన్ (87లి), త్రివేది (61) అర్ధ శతకాలతో ఆకట్టుకోగా ఐపీఎల్ సంచలనం వైభవ్ సూర్యవంశీ (38) వేగంగా ఆడాడు.

త్రిగుణాత్మక శక్తి

సృష్టిలో సమస్తం ఆమెలో అంతర్భాగమే. మహర్షులు బుద్ధి, ప్రాణాలకు చైతన్యం ఎవరిస్తున్నారో ఆ శక్తినే దేవి అన్నాం. ఆమెను ఉపాసించడమే దేవీ ఉపాసన. అలాంటి అమ్మవారి మూలతత్వం సూక్ష్మమని, నిర్గుణ రూపమని కూడా మన పురాణాలు చెప్పాయి. ఆ తల్లి ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి నాడు అవతరించి, నవమి నాడు రాక్షస సంహారం చేసినట్లు నమ్ముతారు. కాబట్టి ఆ సమయంలో ఆది పరాశక్తిని పూజించి అనుగ్రహం పొందడం సంప్రదాయమైంది. అమ్మ దైవకార్యం కోసం స్థూలరూపం ధరించి, సగుణ స్వరూపంతో లోకానికి వ్యక్తమైనప్పుడు అనేక అవతారాల్లో కనిపిస్తుంది. అందులో తొమ్మిది రూపాలను శరన్నవరాత్రుల సందర్భంగా మనం తొమ్మిది రోజుల పాటు ఆరాధిస్తున్నాం. అయితే ఆది పరాశక్తి సగుణరూపం ప్రధానంగా త్రిగుణాత్మకంగా ఉంటుంది.

తమో గుణ ప్రధానమైనప్పుడు మహాకాళి అనే పేరుతో ఉంటుంది. రజోగుణంలో ఉన్న శక్తి మహాలక్ష్మి, సత్వగుణంతో ప్రకాశించే శక్తి మహా సరస్వతి, సర్వచైతన్య స్వరూపిణిగా వెలుగొందుతుంది. లలిత పేరుతో పూజలందుకుంటుంది. జగదాంబ తొమ్మిది రోజులపాటు శత్రు సంహారం చేసి పదో రోజు విజయోత్సవం చేసుకున్నారు. కాబట్టి దశమిని విజయదశమి అని పిలుస్తారు. ఈ తొమ్మిది రోజుల పూజా విధానం గురించి మన పురాణాలు విస్తారంగా చెప్పాయి. ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి నాడు దీక్ష స్వీకరించి కలశ స్థాపన, ఆవాహనంతో మొదలు పెట్టి నవమి వరకు అమ్మవారిని అర్చిస్తారు. తొమ్మిది రోజుల్లో వేర్వేరు పేర్లతో పిలవడం మాత్రమే కాదు తొమ్మిది రోజుల్లో జరిగే ఆర్చనలు వేరు, నైవేద్యాలు వేరు. అమ్మవారి అలంకారాలు కూడా వేర్వేరు. చివరకు తత్వాలు కూడా వేరుగా ఉంటాయి.

శరత్ రుతువులో ఎందుకు?

సాధారణంగా భారతీయులు నిర్వహించుకునే పండగలన్నీ బహుళార్థ సాధకంగా ఉంటాయి. శరత్కాలం వర్షాకాలానికి, శీతాకాలానికి సంధి సమయం. వర్షాకాలం చివరి దశలో ఆకాశం నిర్మలంగా ప్రకాశిస్తుంటుంది. ఏడాదిలో వసంత, శరతృతువులను యమదంష్ట్రికలుగా పిలుస్తారు. అంటే యముడి కోరలని అర్థం. ఈ సమయంలో వాతావరణంలో వచ్చే పెనుమార్పులు అనేక వ్యాధులకు కారణమవుతాయి. శరీరానికి, మనసుకి వాటిని తట్టుకునే శక్తి పొందడానికి శరన్నవరాత్రుల్లో ప్రజలు చేసే దీక్షలు ఉపయోగపడతాయి. మన శరీరంలోనే మనకు సహాయపడే శక్తులు, హాని కలిగించేవి కూడా ఉన్నాయి. వాటి మధ్య జరిగే సంఘర్షణనే మహాశక్తి రాక్షసులతో చేసే యుద్ధంగా భావించవచ్చు. మరెన్నో సామాజిక, ఖగోళ అంశాలు కూడా ఇందులో ఇమిడి ఉన్నాయి.

నేటి అలంకారం.. బాలాత్రిపుర సుందరి

దేవీ నవరాత్రుల్లో అమ్మవారిని నవరూపాల్లో కొలువుదీర్చి, తొమ్మిది పేర్లతో ఆరాధిస్తారు. ఇలా అలంకరించే ఒక్కోరూపంలో ఒక్కో విశేషం దాగి ఉంది. ఈ క్రమంలో శరన్నవరాత్రుల్లో మొదటిరోజు అమ్మవారిని 'బాలాత్రిపుర సుందరి'గా పూజిస్తారు. బాల అంటే చిన్నపిల్ల. ముద్దులొలికే బాలిక ఇంట్లో అందరినీ ఆకర్షిస్తుంది. ఏడాది నుంచి ఐదేండ్ల వయసున్న చిన్నారుల మీద చంద్రుడి ఆధిపత్యం ఉంటుందట. చంద్రుడి చల్లదనం కూడా వారి ముఖంలో ప్రస్ఫుటమవుతుంది.

చంద్రుడు మనసుకు కారకుడు. అందుకే చిన్నపిల్లల మనసు కూడా స్వచ్ఛంగా, ప్రశాంతంగా ఉంటుంది. ఆరు నుంచి పదేండ్ల వయసున్న పిల్లలను గంధర్వుడు ఆవహించి ఉంటాడు. ఈ వయసు ఆడపిల్లలు అందంగా కనిపిస్తారు. వారి చూపుల్లో, మాటల్లో ఎలాంటి వికార భావాలూ ఉండవు. లలితాదేవి నవ వర్ష స్వరూపమే బాలాత్రిపుర సుందరి రూపం. బాల అనే మాట జ్ఞానశక్తిని సూచిస్తుంది. బాల్యదశలో మేధాశక్తి బలంగా ఉంటుంది. బాలాత్రిపుర సుందరి ఉపాసనే సాధకులకు తొలి సోపానంగా చెబుతారు. ఆ తల్లి మంత్రంతోనే చాలామంది దేవీ ఉపాసకులు తమ ఆధ్యాత్మిక ప్రస్థానం ప్రారంభిస్తారు.

అమ్మ రూపాన్ని హృదయంలో, మంత్రాన్ని కంఠంలో, జ్ఞానాన్ని శిరస్సులో నిలుపుకోవాలి. ఇవి త్రిపురాలు. సత్వం, రజస్సు, తమస్సు ఈ మూడూ త్రిపురాలు. భక్తి, జ్ఞానం, ప్రవృత్తి ఇవి కూడా త్రిపురాలే. మానవ శరీరంలోని షట్చక్రాల్లో ప్రధానమైనవి ఆజ్ఞాచక్రం, స్వాధిష్ఠానం, సహస్రారం.. ఈ మూడిటినీ త్రిపురాలుగా చెబుతారు. వీటన్నిటినీ సంస్కరించే దేవత బాల.

అందుకే ఆమె బాలాత్రిపుర అయింది. సుందరి అంటే పోయిన వస్తువును తిరిగి ఇచ్చేది అని అర్థం. అంటే, పోయిన జ్ఞానాన్ని, అర్థంకాని తతాన్ని, కలగాల్సిన మోక్షాన్ని ఇచ్చే దేవత కాబట్టి ఆమె బాలాత్రిపుర సుందరి అయింది. నవరాత్రుల్లో తొలి వేలుపుగా పూలందుకునే బాలాత్రిపుర సుందరీదేవి సృజనాత్మక శక్తిని, జ్ఞానాన్ని అనుగ్రహించే దేవత. ఒక చేతిలో పుస్తకం, మరొక చేతిలో అక్షమాల ధరించి, వరద, అభయ హస్తాలతో అభీష్టాన్ని నెరవేరుస్తుందీ అమ్మవారు. అరుణవర్ణంతో శోభిల్లే బాల ఉపాసనతో మూలాధారం ఉత్తేజితం అవుతుంది. అక్షరమైన జ్ఞానం కలుగుతుంది.

కోరుట్లలో కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి వేడుకలు

విగ్రహానికి పూలమాలు వేసే నివాళులర్పించిన జువ్వాడి కృష్ణారావు

కోరుట్ల, జనతా న్యూస్: కోరుట్ల పట్టణంలో కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసే నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు కృష్ణారావు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు తరాల ఉద్యమకారుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అని తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం ఉద్యమించారన్నారు కన్న కలలు తీరకముందే తుది శ్వాస విడిచారని అనేక ఉద్యమాల్లో క్రియాశీలకంగా నిలిచిన బాపూజీ బడుగు బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా తన సర్వస్వం ధారపోశారన్నారు తన జీవితకాలం అంతా ప్రజల కోసమే తపించారని తెలంగాణ తొలి ఉద్యమకారులు బాపూజీ ఒకరని తెలంగాణ విముక్తి కల్పించేందుకు నిజాం పాలకులను ఎదిరించారన్నారు. తెలంగాణ స్వర్ణ రాష్ట్రం కోసం మంత్రి పదవికి రాజీనామా చేసి ఉద్యమకారులకు ఆదర్శంగా నిలిచారు స్వాతంత్ర సమరయోధునిగా సీనియర్ నేతగా తన ప్రభావాన్ని చూపగలిగారని వారి జయంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, నాయకులు అన్నం అనిల్, ఎంబేరి నాగభూషణం,ఆడెపు మధు, రుద్ర శ్రీనివాస్, ముల్క ప్రసాద్, ధనుంజయ్,రమేష్, గడ్డం మధు, గుంటక ప్రసాద్, శ్రీ వెంకటేశ్వర దేవాలయ అధ్యక్షులు ఎతిరాజం నర్సయ్య,తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులకు సన్మానం

తిమ్మాపూర్, జనతా న్యూస్ : తిమ్మాపూర్, మహాత్మ నగర్ గ్రామపంచాయతీల పరిధిలోని పారిశుద్ధ్య పనులు నిర్వహించే కార్మికులను బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి శాలువాతో సన్మానించారు. దసరా పండుగ సందర్భంగా గ్రామ పంచాయతీల కార్మికులకు కానుకగా పట్టు చీరలు బహుకరించారు. గ్రామపంచాయతీ కార్మికులు చేసే సేవలు మరువలేనివని, వారి వల్లనే గ్రామాలు పరిశుభ్రంగా ఉన్నాయని, గ్రామాలు అభివృద్ధి పథంలో నడుస్తున్నాయని దేవేందర్ రెడ్డి అన్నారు ఈ కార్యక్రమంలో పారిశుద్ధ్య కార్మికులు, పార్టీ నాయకులు వేల్పుల మల్లయ్య యాదవ్ పాల్గొన్నారు .

చెక్కుపై సంతకం ఎక్కడ..!

ఆదమరిచి చేస్తే ఆర్థిక నష్టాలే

ఆర్బీఐ ఏం చెప్తున్నది?

అవగాహన లేకుండా చెక్కు వెనకాల మీరు చేసే ఒక్క సంతకం.. మీకు ఆర్థిక నష్టాలను తెచ్చిపెడుతుందని తెలుసా? అసలు.. చెక్కుపై ఎప్పుడు? ఎక్కడ? సంతకం పెట్టాలి? అన్నదానిపై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) ఏం చెప్తున్నదన్నదాని గురించి చాలామందికి తెలియడం లేదు. నిజానికి మనమంతా చెక్కులను వినియోగిస్తూనే ఉంటాం. కానీ కొద్దిమందికే వాటిపై సంతకాలకున్న నియమాలపట్ల అవగాహన ఉంటున్నది. ఆర్బీఐ మార్గదర్శకాల ప్రకారం సరైన సమయంలో, సరైనచోట చెక్కుపై సంతకం చేయడం చాలా కీలకం. వేరేచోట సంతకం పెడితే అది మీకు నష్టాన్నేగాక, మోసం నిందనూ అంటగడుతుంది.

చెక్కుల్లో ప్రధానంగా రెండు రకాలు

అవే.. బేరర్ చెక్కులు, ఆర్డర్ చెక్కులు.

ఆర్డర్ చెక్కును దానిపై రాసిన పేరున్నవారే లేదా సంస్థ ప్రతినిధులే నగదుగా మార్చుకోగలరు. బ్యాంకులో వారి గుర్తింపును చూపించాల్సి ఉంటుంది. ఇక మీరు ఎవరి పేరిటైనా చెక్కును ఇవ్వాల్సి వస్తే.. దాని పైనా, వెనక కూడా సంతకం చేయాల్సి ఉంటుంది. ఈ ప్రక్రియనే ఎండార్స్‌మెంట్ అని పిలుస్తారు. ఇవి చాలా సురక్షితం.

బేరర్ చెక్కును బ్యాంకు లో ఎవరైనాసరే సమర్పించి త్వరగా, సులువుగా నగదు చేసుకోవచ్చు. దీని వెనక సంతకం చేయాల్సిన పనిలేదు. చెక్‌పైన దాన్ని ఇష్యూ చేసినవారి సంతకం ఉంటే సరిపోతుంది. అయితే పేయీ పేరును రాయాల్సిన అవసరం లేకపోవడం, 'ఆర్ బేరర్' అని ఉండటంతో దీని క్యారీయింగ్ చాలా రిస్క్‌తో కూడుకుని ఉంటుంది. ఒకవేళ దీన్ని పోగొట్టుకున్నా, ఇతరుల చేతికి వెళ్లినా దుర్వినియోగానికి అవకాశాలు ఎక్కువ. చెక్ దొరికినవారు నేరుగా బ్యాంక్‌కు వెళ్లి, అక్కడ సదరు చెక్కును ఇచ్చి నగదుగా మార్చుకోవచ్చు.

ఇదీ సంగతి..

ఏమీ ఆలోచించకుండా చెక్కు వెనకాల సంతకం చేస్తే సమస్యలు తప్పవు. బేరర్ చెక్కు వెనకాల మీరు సంతకం చేస్తే.. దాన్ని ఇతరులు మరింత సులువుగా నగదు చేసుకోవచ్చు. చెక్కుపై వారి పేరును రాసుకుని దర్జాగా నగదును విత్‌డ్రా చేసుకుంటారు. అందుకే బ్యాంకు ల్లో మీరే స్వయంగా బేరర్ చెక్కును వేయదలిస్తే.. దాని వెనకాల మీ సంతకం అక్కర్లేదని ఆర్బీఐ చెప్తున్నది. ఒకవేళ ఎవరికైనా నగదు ఇవ్వాల్సి వస్తే.. వారి పేరిట ఇచ్చే ఆర్డర్ చెక్కులకు మాత్రం వెనకాల మీ సంతకం తప్పనిసరి అంటున్నది. అయినప్పటికీ దీనిపై అవగాహన లేక బేరర్ చెక్కుల వెనకాల చాలామంది సంతకాలు చేసేస్తున్నారు. 90 శాతం మందిది ఇదే పరిస్థితి అని బ్యాంకింగ్ వర్గాలు చెప్తుండటం గమనార్హం. బ్యాంకుల్లో సమస్యలు వస్తేగానీ అసలు విషయం బోధపడదు.

చివరగా..

బేరర్ చెక్కుల వెనకాల సంతకాలు చేస్తే.. దాన్ని చేజార్చుకున్నెట్టెతే వెంటనే మీమీ బ్యాంక్ శాఖలకు తెలియపర్చండి. లేదంటే తప్పుడు వ్యక్తులకు అది దొరికితే మీ ఖాతా నుంచి నగదు పోగలదు. అలాగే చెక్కులపై పేర్లను స్పష్టంగా రాయండి. తప్పులు ఉండకూడదు. ఇక బేరర్ చెక్స్, ఆర్డర్ చెక్స్‌తోపాటు క్రాస్డ్ చెక్స్ లేదా అకౌంట్ పేయీ (బ్యాంక్ ఖాతా ద్వారానే చెల్లింపులు), పోస్ట్ డేటెడ్ చెక్స్ (భవిష్యత్తులో ఒక తేదీ లేదా ఆ తర్వాతే నగదుగా మార్చుకోవచ్చు), స్టేల్ చెక్స్ (ఔట్ డేటెడ్), సెల్ఫ్ చెక్స్ (సొంత ఖాతాల్లో వేసి నగదుగా మార్చుకోవచ్చు) మొదలైనవి కూడా ఉంటాయి.

ఇలాంటి టీమ్ అప్పట్లో ఉంటే నేను రాజకీయాల్లో వచ్చేవాడిని కాదు: పవన్ కల్యాణ్

ఈ సినిమాను ఇంత ప్రేమిస్తానని తనకు తెలియదని అగ్ర కథానాయకుడు పవన్ కల్యాణ్ అన్నారు. ఆయన కథానాయకుడిగా సుజీత్ దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'ఓజీ', డీవీవీ దానయ్య, కల్యాణ్ దాసరి నిర్మించారు. ప్రియాంక మోహన్ కథానాయిక. ఇమ్రాన్ హష్మీ ప్రతినాయకుడిగా నటించారు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ మూవీ ఈనెల 25న థియేటర్లలోకి రానుంది. ఆదివారం హైదరాబాద్ లో 'ఓజీ కన్సర్ట్' నిర్వహించారు. ఈ సందర్భంగా పవన్కల్యాణ్ మాట్లాడుతూ.. "సుజీత్ చెప్పేది తక్కువ. కానీ, సినిమా తీసేటప్పుడు మామూలుగా ఉండదు. ఈ సినిమాకు ఎక్కువ క్రెడిట్ అతడికే దక్కుతుంది. సుజీత్ విజను తెరపై అద్భుతంగా ఆవిష్కరించిన మరో వ్యక్తి తమన్. ఈ ఇద్దరూ ఒక ట్రిప్తో మూవీ చేశారు. అందులోని నన్నూ లాగారు. ఈ మూవీ చేస్తున్నప్పుడు నేను ఒక డిప్యూటీ సీఎం అన్న సంగతి మర్చిపోయా. ఒక డిప్యూటీ సీఎం కత్తి పట్టుకుని వస్తే ఊరుకుంటారా? 'ఖుషీ'లో ఈ ఖటానాను ప్రాక్టీస్ చేశా. దీని చుట్టూ కథ అల్లి సినిమాను రంజింపజేసేలా తీశారు. ఇందులో ప్రియాంక అరుళ్ మోహన్తో మంచి లవ్ట్రీ తీశారు. ఒక సినిమా కోసం ఇంతమంది ఎదురు చూస్తున్నారు. నేను 'ఖుషీ' అప్పుడు ఈ జోష్ చూశా" "పాలిటిక్స్ వెళ్లినా మీరు నన్ను వదల్లేదు. నేను ఇలా పోరాటం చేస్తున్నాననంటే అందుకు కారణం మీరే. సినిమా చేసేటప్పుడు అది తప్ప నాకు వేరే ఆలోచన ఉండదు. సుజీత్ నాకు జపనీస్ నేర్పించాడు. ఇలాంటి దర్శకత్వ టీమ్ నేను 'జానీ' చేసినప్పుడు ఉంటే రాజకీయాల్లో వచ్చే వాడిని కాదు. తెలుగు వాడంటే ఆకాశం ఉరుముతోంది. అన్నింటినీ అధిగమించి ఈ నెల 25న ప్రేక్షకుల ముందుకు వస్తున్నాం. శ్రియారెడ్డి, ఇమ్రాన్ హష్మి అద్భుతంగా నటించారు. భవిష్యత్తో ఏదైనా ప్రాజెక్ట్ చేస్తే, శ్రియారెడ్డితో మళ్లీ కలిసి నటిస్తా" అని పవన్కల్యాణ్ అన్నారు. ఈవెంట్ మొదలైన దగ్గరి నుంచి ఎల్బీస్టేడియం పరిసర ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. అయినా లెక్క చేయకుండా అభిమానులను అలరించేందుకు పవన్కల్యాణ్, సహా చిత్ర బృందం మొత్తం వర్షంలోనే తడుస్తూ ప్రసంగించారు. "వర్షం మనల్ని ఆపుద్దా.. ఏది మనల్ని ఆపింది ఇప్పటి వరకు. ఓటమి మనల్ని ఆపలేదు.. వర్షం కూడా ఆపలేదు" అంటూ భారీగా తరలివచ్చిన అభిమానుల్లో పవన్ ఉత్సాహం నింపారు.

క్లాసీ అందాలతో గుండె గిల్లుతున్న బ్యూటీ

క్లాసీ అందంతో మతులు చెడగొట్టడంలో ఉప్పెన బ్యూటీ కృతి శెట్టి తర్వాతే. జెన్ జెడ్ స్టార్ గా కెరీర్ బండిని విజయవంతంగా ప్రారంభించిన కృతి కొన్ని వరుస ఫ్లాపులతో డీలా పడింది. అయినా ఇప్పటికీ అవకాశాలకు కొదవేమీ లేదు. టాలీవుడ్ లో స్పీడ్ తగ్గినా కానీ, కోలీవుడ్ లో మ్యానేజ్ చేస్తోంది. ప్రస్తుతం ప్రదీప్ రంగనాథన్, ఎస్.జె.సూర్య ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రంలో కృతి శెట్టి కీలక పాత్రను పోషిస్తోంది.మరోవైపు సోషల్ మీడియాల్లో తన అభిమానులకు అవిశ్రాంతంగా అన్ లిమిటెడ్ ట్రీటిస్తోంది. కృతి శెట్టి వరుస ఫోటోషూట్లు యువతరంలో వైరల్ గా మారుతున్నాయి. తాజాగా కృతి బ్లాక్ కలర్ పోల్కా డ్రెస్ లో అద్భుతంగా మెరిసిపోతున్న ఫోజ్ ఇంటర్నెట్ని షేక్ చేస్తోంది. తన 21వ పుట్టినరోజు సందర్భంగా ఇది స్పెషల్ ఫోటోషూట్. బ్లాక్ అండ్ వైట్ పోల్కా డాట్ హాల్టర్ నెక్ మినీ డ్రెస్లో కృతి ఎంతో అందంగా కనిపిస్తోంది. ఫెయిర్ లుక్, సింపుల్ చిరునవ్వుతో కుర్రకారు గుండెల్ని గిల్లుతున్న ఈ బ్యూటీ పాల నురుగు దేహశిరులను అందంగా ఎలివేట్ చేసేందుకు తపిస్తున్న తీరు ఆకట్టుకుంటోంది. ప్రదీప్ రంగనాథన్, ఎస్.జె సూర్య కీలక పాత్రలు పోషిస్తున్న తాజా చిత్రం ఎల్.ఐ.కె లో కృతి కథానాయికగా నటిస్తోంది. త్వరలోనే ఈ సినిమా విడుదల కానుంది. తాజాగా ఈ బ్యూటీ షేర్ చేసిన స్పెషల్ బర్త్ డే ఫోటోషూట్ ఇంటర్నెట్ లో వైరల్ గా మారుతోంది. కెరీర్ ఆరంభమే కొన్ని పెద్ద ప్రాజెక్టుల్లో అవకాశం అందుకున్న కృతి సరైన బ్లాక్ బస్టర్ అందుకోవడంలో తడబడింది. అది ఈ భామ కెరీర్ జోష్ ని తగ్గించిందని చెప్పాలి. ఓటీటీలు ఏలుతున్న ఈ రోజుల్లో కృతి శెట్టి తదుపరి కొన్ని స్పెషల్ ప్రాజెక్టులతో దూసుకు రానుందని కూడా గుసగుసలు వినిపిస్తున్నాయి.

గ్లామర్ డోస్ పెంచిన ప్రదీప్ పెళ్లి చూపులు బ్యూటీ!

సాధారణంగా తెలుగు అమ్మాయిలు బాడీ షో చేయడానికి ఆసక్తి చూపించరు. అందుకే తెలుగమ్మాయిలకి అవకాశాలు రావు అనే కామెంట్లు వ్యక్తం అవుతూ ఉంటాయి. అయితే ఇదంతా ఒకప్పుడు.. ఇప్పుడు మన తెలుగు హీరోయిన్స్ లో భారీ మార్పు వచ్చింది. ట్రెండ్ కు తగ్గట్టుగా ఫాలో అవుతూ ఫాలోవర్స్ ని ఆకట్టుకోవడమే కాకుండా.. తమ నటనతో ఓవర్ నైట్ లోనే స్టార్ సెలబ్రిటీలు కూడా అయిపోతున్నారు. అలా గ్లామర్ షో చేస్తూ.. ఏకంగా బికినీలతో రెచ్చగొడుతున్న హీరోయిన్స్ లో జ్ఞానేశ్వరి కాండ్రేగుల కూడా ఒకరు. చిన్న వయసులోనే మోడల్ గా కెరియర్ ను ఆరంభించిన ఈ చిన్నది.. షార్ట్ ఫిలిమ్స్ ద్వారా ఒక గుర్తింపును దక్కించుకుంది. అయితే ప్రముఖ మేల్ యాంకర్ ప్రదీప్ మాచిరాజు 'పెళ్లిచూపులు' కాన్సెప్ట్ తో ప్రేక్షకుల ముందుకు జ్ఞానేశ్వరి.. ఇందులో ప్రదీప్ మెచ్చిన అమ్మాయిగా పేరు దక్కించుకోవడమే కాకుండా టైటిల్ ని కూడా అందుకుంది. ఈ కార్యక్రమం తర్వాత జ్ఞానేశ్వరి ఎన్నో అవకాశాలు దక్కించుకుంది. 'మిస్టర్ అండ్ మిస్' సినిమాలో హీరోయిన్గా నటించిన ఈమె.. ఆ తర్వాత నీ జతగా, చక్ర వ్యూహం, మాయలో వంటి చిత్రాలలో కూడా చేసింది. అంతేకాదు కొన్ని వెబ్ సిరీస్లలో కూడా లీడ్ రోల్ పోషించి అందరినీ ఆకట్టుకుంది జ్ఞానేశ్వరి. ఒకవైపు సినిమాలు, వెబ్ సిరీస్ లలో నటిస్తూనే మరొకవైపు సోషల్ మీడియాలో ఫుల్ యాక్టివ్ గా ఉంటూ ఫాలోవర్స్ ను పెంచుకుంటోంది. ఈ మధ్యకాలంలో ఎక్కువగా పర్సనల్, ప్రొఫెషనల్ లైఫ్ విషయాలను అభిమానులతో పంచుకుంటున్న ఈమె.. తన గ్లామర్ ఫోటోలను, వీడియోలను కూడా వదులుతూ ఫాన్స్ ను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. ఇకపోతే సినిమాలలో గ్లామర్ వలకబోసే అవకాశం రాలేదు కానీ సోషల్ మీడియా ద్వారా మాత్రం తన అందాలను ఆరబోస్తూ రెచ్చిపోతుంది. ఈ క్రమంలోనే ఓవర్ గా బాడీ షో చేస్తూ నెట్టింట మంట పెడుతోంది. తాజాగా బీచ్ కి వెళ్లిన ఈమె అక్కడ బికినీ ధరించి తన అందాలతో కుర్ర కారుకు చెమటలు పట్టించింది. ముఖ్యంగా ఈ అమ్మడు టూ పీస్ బికినీ ఫోటోలు చూసి అభిమానుల నుండి భారీ స్పందన లభిస్తోంది అని చెప్పవచ్చు. ఏది ఏమైనా జ్ఞానేశ్వరి కాండ్రేగుల ఇలా బికినీలో కనిపించడం ఇదేం తొలిసారి కాదు. ఎప్పటికప్పుడు తన అందాలను ఆరబోస్తూ ప్రేక్షకులను ఆకట్టుకునే ఈమె ఇప్పుడు మరొకసారి ఇలా అందాల విందు చేసేసరికి ఫాలోవర్స్ సైతం ఈమె అందాల హీట్ కి విలవిలలాడిపోతున్నారు అనడంలో సందేహం లేదు.

రాజమౌళి తదుపరి హీరో బన్నీ!



దర్శక శిఖరం రాజమౌళి ఇప్పటికే రామ్ చరణ్, ఎన్టీఆర్, ప్రభాస్ లను డైరెక్ట్ చేసారు. జక్కన్న కారణగానే ముగ్గురు పాన్ ఇండియా స్టార్లు అయ్యారు. ప్రస్తుతం మహేష్ని డైరెక్ట్ చేస్తున్నారు. సూపర్ స్టార్ని ఏకంగా గ్లోబల్ స్థాయిలోనే లాంచ్ చేస్తున్నారు. పాన్ ఇండియాకే పాన్ వరల్డనే షేక్ చేద్దామని మహేష్తో కలిసి బయల్దేరారు. ఈ సినిమాపై అంచనాలు ఎలా ఉన్నాయి? అన్నది చెప్పాల్సిన పనిలేదు. హిట్ అయితే తెలుగు సినిమా ప్రపంచాన్ఏ ఏల్తుందని ఓ సంకేతాన్ని పంపిచినట్లే. రాజమౌళి ప్లాన్ కూడా అదే. 120 దేశాల్లో సినిమాను రిలీజ్ చేస్తున్నారంటే? జక్కన్న స్ట్రాటజీ ఎలా ఉంటుందన్నది చెప్పాల్సిన పనిలేదు. ఈ సినిమా తర్వాత రాజమౌళి స్థాయి ప్రపంచానికే చేరుతుంది. మరి ఆ తర్వాత రాజమౌళి హీరో ఎవరు? అవుతారు? అన్నది ఓ పెద్ద సస్పెన్స్. అవును ఆ తర్వాత రాజమౌళి ఏ హీరోని డైరెక్ట్ చేసినా? అంతకు మించిన అదృష్టం ఆ హీరోకి ఏముంటుంది? మరి ఆ ఛాన్స్ టాలీవుడ్లో ఏ హీరోకి వుంది అంటే? ఐకాన్ స్టార్లు అల్లు అర్జున్ పేరు బలంగా వినిపిస్తోంది. ఇప్పటికే బన్నీ పుష్పతో పాన్ ఇండియా స్టార్ అయ్యాడు. కొత్తగా ఆయన మళ్లీ పాన్ ఇండియా మార్కెట్ కోసం పాకులాడాల్సిన పనిలేదు. ప్రస్తుతం అట్లీతో గ్లోబల్ స్థాయిలోనే ఓ ప్రాజెక్ట్ చేస్తున్నాడు. అట్లీ మార్క్ కంటెంట్ ఉన్నా? టెక్నికల్ గా అంతర్జాతీయ మార్కెట్ కి ఈ చిత్రాన్ని కనెక్ట్ చేస్తూ తీస్తున్నారు. సక్సెస్ అయితే బన్నీ పాన్ వరల్డ్ స్టార్ అవుతాడు. అందులో ఎలాంటి డౌట్ లేదు. పుష్ప పాటల్ని పెద్ద పెద్ద క్రికెటర్లే రీల్స్ చేయడంతో బన్నీ పేరు అంతర్జాతీయంగానూ మారు మ్రోగింది. ఆ రేంజ్ ఉన్న నటుడుకి జక్కన్న తోడైతే ఎలా ఉంటుంది? అద్భుతమే కదా. బన్నీ అభిమానులు కూడా ఇదే జరగాలని కోరుకుంటున్నారు. ఈ విషయంలో రాజమౌళి-బన్నీ సరిగ్గా బ్యాలెన్స్ అవుతారు. మరి రాజమౌళి మైండ్ లో ఏముందో? వీరిద్దరు అనుకున్నా సరిపోదు. ఆ కాంబినేషన్ లో సినిమా సాధ్య మవ్వాలం టే? వీళ్లకంటే ముందుగా స్టార్ రైటర్ విజయేంద్ర ప్రసాద్ సంకల్పించాలి. ఆయన బన్నీకి ఇమేజ్ కు తగ్గ స్టోరీ రా యాలి. అప్పుడే ఎన్ని అనుకున్నా జరుగుతుంది. ఆయన స్టోరీ లేకుండా రాజమౌళి ముందుకొచ్చినా పనవ్వదు అన్నది అంతే వాస్తవం. ప్రస్తుతం రాజమౌళి-బన్నీ వేర్వేరు సినిమా షూటింగ్ లతో బిజీగా ఉన్న సంగతి తెలిసిందే.

EDITED, PRINTED PUBLISHED AND OWNED BY YAMSANI SHIVA KUMAR, PRINTED AT SRI BALAJI PRINTING PRESS, H.NO : 4-4-85, KARIMNAGAR-504001 DISTRICT TELANGANA PUBLISHED AT H.NO:6-2-7A, HANMANWADA, JAGITYAL, VIL & MDL.DIST.KARIMNAGAR 506327 EDITOR : YAMSANI SHIVA KUMAR RNI NO: TELTEL/2014/55206, CELL NO: 79-89867251 Email: janathadaily@gmail.com